సంపుటం 18 సంచిక 80 రిజిస్టర్ నెం. H 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

24—3—1960 గురువారం హైద్రాబాదు సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

101196

మైక్రోఫోన్‌ద్వారా సమాధానాల వ్రాయింపు

ధన్‌బాద్, మార్చి 23: ధన్‌బాద్ అకాడమీ కేంద్రములో స్కూల్ ఫైనల్ ఫైనల్ పరీక్షకు కూర్చుంటున్న విద్యార్థులకు ఇంగ్లీషు రెండవ ప్రశ్న పత్రము సమాధానాలు మైక్రోఫోన్‌ద్వారా డిక్టేట్ చేయబడినవి. కొందరు రౌడీలుఈచర్యకు పూనుకొన్నారు. ఉపాధ్యాయులు ఇన్‌విజిలేటర్లు ఆక్షేపణ తెలిపినా లాభము లేక పోయింది. స్థానిక విద్యార్థిశాఖలు బీహార్ సెకండరీ స్కూల్ ఎగ్జామినేషన్ బోర్డుకు ఈ ప్రశ్నపత్రాల రద్దు చేయవలసినదిగా వైర్ ఇచ్చారు.

గొప్ప వేలం

మెయిన్ సిమెంటురోడ్డుమీద, హుస్సేనిఆలమ్ కమాన్ ఎదుట నె 21-4-78 నుండి 21-4-84 ర్లు గల 6 (అయిదు) రెండంతస్తుల పక్కా మర్లిలు 27-3-1960 (ఆదివారము) ఉ॥ 10-00 గం॥ వేలం వేయబడును. ప్రస్తుతము రు. 69/- లు కిరాయి వచ్చుచున్నది. ఖాళీగావున్న మొదటి అంతస్తు వెంటనే స్వాధీనము చేయబడును.

ఎస్టేట్ ఆక్షనీర్సు,
గాంధీగూడ స్టేషన్‌రోడ్, హైద్రాబాద్.
ఫోన్: 34989.

వంశధారా ప్రాజెక్టుపై ఏప్రిల్ ఆఖరువారంలో సంప్రదింపులు

పోచంపాడుప్రాజెక్టుకుబొంబాయి 'తొంటిచెయ్యి'

తమ మూడో ప్రణాళికా కార్యక్రమాలకు భంగమంటూ ఆక్షేపిస్తున్నదని శ్రీఅల్లూరి ప్రకటన

హైద్రాబాద్, మార్చి 23

గోదావరినదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోచంపాడు ప్రాజెక్టును నిర్మించడానికి బొంబాయి ప్రభుత్వం ఆక్షేపణ తెలిపినట్లు నేడు రాష్ట్ర శాసనసభలో పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రకటించారు.

పోచంపాడు గ్రామంవద్ద గోదావరిమీద ఒకఆనకట్టకట్టి కుడివైపు ఒక కాలువను తీయడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన నిర్మాణ కార్యమంటూ యీ కాలువవల్ల 8.6 లక్షల ఎకరాలభూమి సేద్యంక్రిందికి రాగలదని మంత్రిచెప్పారు.

బొంబాయి ప్రభుత్వం యీ నిర్మాణానికి ఆక్షేపణతెలుపుతూ గోదావరి నదిమీద కొంత భాగంగాని లేదా పూర్తిగా గాని ఆనకట్ట కట్టడం వల్ల బొంబాయి ప్రభుత్వం తలపెట్టిన మూడోప్రణాళిక కార్యక్రమాలు దెబ్బతినగలవని పేర్కొంటున్నట్లు మంత్రి వివరించారు.

కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాడుకోదలచిన గోదావరి నదిజలం 1951 లోని ప్లానింగ్‌కమిషన్ తీర్పునకు లోబడినదేనని ఇప్పటికీ అదిఅమలులో ఉన్నదని మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తెలిపారు.

శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం ప్రాజెక్టుకోసం యిప్పటికి రు.20429లక్షలు ఖర్చుపెట్టినట్లు కూడా శ్రీ సత్యనారాయణరాజు మరోప్రశ్నకు జవాబిస్తూ అన్నారు. ప్రాథమికసర్వే వ్యవహారాలకేఈఖర్చు జరిగిందని మొత్తం ప్రాజెక్టు నిర్మాణం మూడేళ్ళలో పూర్తిఅవుతుందనీ ఆయన చెప్పారు.

దక్షిణాది పవర్ గ్రిడ్

దక్షిణరాష్ట్రాలగుమద్రాసు, కేరళ, ఆంధ్రప్రదేశ్, మయిసూర్‌లకు అనుబంధించి పవర్‌గ్రిడ్‌ను పరస్పరాధారితం చేసేవిషయం ప్రభుత్వాలోచనలో ఉన్నట్లుకూడా శ్రీఅల్లూరిచెప్పారు. ఇంకా వివరాలు తయారుకాలేదట, మాచ్‌ఖండ్, మహానంది, కోయనా, లోగ్ జలపాతముల విద్యుత్ ప్రాజెక్టులు కూడ కలుసేట్లు బొంబాయి, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు కూడా ఇందులో కలుపబడుతాయా అన్న ప్రశ్నకాయన ప్రస్తుత ప్రతిపాదన లేదని జవాబిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ శాసనాల ప్రతులు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కావించిన శాసనాల ప్రతులు సంపాదించడంలో చాలాకష్టం కలుగుతున్నట్లు నేడు శ్రీ పి. గోపాలరెడ్డి ఒకప్రశ్న సందర్భంగా తెలిపారు. అన్నిచట్టాల్ని పునర్ముద్రించి ప్రభుత్వం తమ పబ్లికేషన్స్ బ్యూరోలో అమ్మిస్తుందా అని ఆయన ప్రశ్నించారు. అపని ఈపడాదిసాధ్యం కాదని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో 200 శాసనాలున్నాయి, వాటిని సంకలనం చేసేందుకు యీ ఏడాది పని జరుగుతుందని మంత్రిఅన్నారు.

నాగార్జున యానివర్సిటీ

మరోప్రశ్నకు విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి పట్టాభిరామారావు జవాబిస్తూ ప్రభుత్వం నాగార్జున విశ్వవిద్యాలయాన్ని విజయపురిలో ఏర్పాటుచేయ దలుస్తున్నదనీ అది మూడో ప్రణాళికలో స్థాపించ బడుతుందనీ వివరించారు.

నేపాలు ప్రధాని తిరుగు ప్రయాణం

నేపాల్ పర్యటనకయి చౌకు ఆహ్వానం

పెకింగ్, మార్చి 23

చైనాప్రధాని శ్రీ బి. పి. కొయిరాలా నిన్న 12దినాల చైనాపర్యటన ముగించుకొని నేపాల్‌కు బయలుదేరారు. చైనా ప్రధాని చౌఎన్‌లై, విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యిలు వీడ్కోలిచ్చారు. శ్రీ కొయిరాలాతన వీడ్కోలు ప్రసంగంలో తాము చైనా నేపాల్‌ల బకయిదుమస్యలను చర్చించామనీ సంతృప్తికర సమాధానాలకు వచ్చాయనీ అన్నారు.

చైనాప్రధాని చౌఎన్‌లై తనను నేపాల్ పర్యటనకు శ్రీ కొయిరాలా ఆహ్వానించినట్లు తెలిపాడు. అయితే ఆయన నేపాల్ పర్యటనకు ఎప్పుడు వెళ్ళేదీ తెలియదు

శ్రీకొయిరాలా దారిలో ప్రఖ్యాత చైనా ఉక్కు పరిశ్రమ కేంద్రం పూహాన్‌లోఆగి ఆ పరిశ్రమలను తిలకిస్తారు. అక్కడినుండి క్యాంటన్ మీదుగా హాంగ్‌కాంగ్‌చేరి పిమ్మట కలకత్తా మీదుగా ఖాట్మండు వెళుతారు.

కోరంలేకఅసెంబ్లీ సమావేశం వాయిదా

హైద్రాబాద్, మార్చి 23

నేటి మధ్యాహ్నం 1.20 గంటలకు కోరంలేక ఆంధ్రప్రదేశ్ శాసనసభను నిర్ణీతసమయానికి 40 నిమిషాల ముందే వాయిదా వేయవలసివచ్చింది.

సంఘ సంక్షేమ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం ప్రతిపాదించిన డిమాండ్లపై జరిగే చర్చలో శ్రీ గంజి నాగేశ్వరరావు(కమ్యూ) ప్రసంగిస్తుండగా కోరంలేక బెల్ మ్రోగించారు. అయినా కావలసినంత మంది సభ్యులు రాలేదు

కాంగ్రెసు సభ్యులు సరిగా సభకు హాజరు కాకపోవడము విచారకరమని ప్రతిపక్ష నాయకుడు శ్రీసుందరయ్య అన్నారు. అది సభపట్ల అమర్యాద చూపడమేనన్నారు.సభలో కూర్చుండనివారిని మాట్లాడ నివ్వరాదన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ పుత్సల సత్యనారాయణ మధ్యాహ్నం 3 గంటలకు సభను వాయిదా వేశారు.

ఆయుర్వేద విద్యార్థుల సమ్మె

నిపుణుల సంఘనివేదిక ప్రకారం ప్రభుత్వం వ్యవహరిస్తుందనీ, సమ్మె విరమించాలనీ శ్రీ పి. వి. జి. రాజు

హైద్రాబాద్, మార్చి 23

ఆయుర్వేద విద్యార్థులసమ్మె విషయాన్ని 74వ రూల్ క్రింద శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) నేడు శాసనసభ దృష్టికి తెచ్చారు.

తమకు ఆధునిక వైద్యాన్నికూడ బోధించాలని కోరుతూ విద్యార్థులు సమ్మె చేస్తున్నారని శ్రీ గోపాలకృష్ణయ్య అన్నారు. దేశీయ వైద్యం విషయమై పరిశీలన జరపడానికి నియమించబడిన నిపుణుల కమిటీ యిరవై నివేదికను సమర్పించలేదు. అందువలన విద్యార్థుల యిబ్బందుల్ని పరిశీలించాలన్నారు.

ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఆయుర్వేద కళాశాల 1944లో నెలకొల్పబడినప్పటినుండి దాని చరిత్రను వివరించారు. అది పూర్తిగా ఆయుర్వేద కళాశాలగానే నెలకొల్పబడింది. రాధాబాయి పాల్నిట్కర్ వైద్య పాఠశాల గుర్తించబడనందున అందులోని కొందరు విద్యార్థులుకూడా యిటీవల యిందులో చేర్చుకోబడినారన్నారు. ఈ విద్యార్థులు ఆధునిక వైద్యములో పట్టభద్రులుగా రావడానికి ఆయుర్వేద కళాశాలను వేదికగా వినియోగించుకోగోరుతున్నారు.

ఆయుర్వేద కళాశాల పాఠ్యప్రణాళికను పరిశీలించడానికై ఒక నిపుణుల సంఘం నియమించబడిందనీ, ప్రభుత్వం ఆసంఘంసిఫార్సులపై ఆధారపడి వ్యవహరిస్తుందనీ అన్నారు. ప్రభుత్వము అంతకంటె ఏమీచేయలేదు. ఈలోగా విద్యార్థులు సమ్మెను విరమించుకొని పరీక్షకు హాజరు కావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ప్రభుత్వము ఆయుర్వేదముపై తమ వైఖరిని స్పష్టపరచాలన్నారు. నిపుణుల సంఘ నివేదికత్వరలోనే సిద్ధము కాగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. విద్యార్థుల సమ్మె విషయాన్ని సానుభూతితో పరిశీలించాలన్నారు.

స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు ఎం. ఎల్. ఏ. క్వార్టర్సు ముందు ఒక విద్యార్థి నిరాహారదీక్షను ప్రారంభించగా వారిని తొలగించుమని తాను పోలీసుల్ని కోరానన్నారు. ఆయుర్వేద కళాశాల పాఠ్యప్రణాళికప్రశ్న చాల పెద్దపాలసీ సమస్య. పూర్తిగా ఆయుర్వేదమయితేనే బాగుంటుందని పెద్దలు చెబుతున్నారు. శుద్ధ ఆయుర్వేదము తరతరాలుగా లక్షలాది ప్రజలకు సేవచేసింది. ప్రభుత్వముయీ అంశాన్ని శ్రద్ధగా పరిశీలించాలి. ఈలోగా విద్యార్థులు సమ్మెను విరమించాలి. విద్యార్థుల్ని క్రమశిక్షణతో ఉండుమని శాసనసభ్యులుకూడ చెప్పాలన్నారు.

ఆరోగ్యమంత్రి శాసనసభలోవలె శాసనమండలిలోకూడప్రకటనచేశారు.

నగరంలోతోళ్ళ పరిశ్రమ పునరుద్ధరణ

శాసన మండలిలో పరిశ్రమల మంత్రి వివరణ

హైద్రాబాద్, మార్చి 23

తోళ్ళ పరిశ్రమపట్ల శ్రద్ధగల పారిశ్రామిక వేత్తద్వారా హైద్రాబాద్ టెనరీస్ కంపెనీని అభివృద్ధి పరచాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడు శాసన మండలిలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియచేశారు.

ప్రభుత్వం యీ కంపెనికి రు. లక్షల 14వేల రూపాయలు ఋణం యిచ్చినదన్నారు. అందువలన కొంతకాలంగాపని చేయకుండా నిలిచిపోయిన యీపరిశ్రమను పునరుద్ధరించాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదన్నారు. దానివలన 600 మందికి పనిలభిస్తుంది.

మైనర్ ఇరిగేషన్ పథకాలకు గూడా ప్రాధాన్యం

ఇరిగేషన్ పద్దులపై చర్చకు సమాధాన మిస్తూ మంత్రి శ్రీఅల్లూరి వెల్లడి

హైద్రాబాద్, మార్చి 23

వంశధార ప్రాజెక్టు నిర్మాణముగూర్చి ఏప్రిల్ ఆఖరువారములో ఆంధ్ర ఒరిస్సా ప్రభుత్వాల మధ్య సంప్రదింపులు జరుగ గలవని అప్పుడు దీనిపై ఒక ఒప్పందము సాధ్యము కాగలదని పి. డబ్ల్యు. డి మంత్రి శ్రీ అల్లూరి సూచించారు.

ఇరిగేషన్ పద్దులపై రెండు రోజుల పాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ నాగార్జునసాగర్ ప్రాజెక్టును తన విభాగంలో చేర్చుకొనవలసినదిగా కేంద్రాన్ని కోరడమైనదని నేడు శాసనసభలో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో అమలు జరుపబడే ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయం గూడా కేంద్రం తన వాటాను భరించాలని కోరడమైనదని వీరన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం లోపభూయిష్టంగాఉన్నదని తప్రాజెక్టు నిర్మాణంలో వాడబడే సామగ్రి నాణ్యరకపుదన్న ప్రతిపక్షాలవిమర్శల ఖండించారు.

మంత్రి సమాధానం తర్వాత ఈ శాఖ డిమాండ్లు ఆమోదించబడినవి. లన్ని కోత తీర్మానాలు త్రోసివేయబడినవి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతం నుండి సిమెంటు ఇతర సామగ్రి దొంగతనం అవుతున్నదన్న ఆరోపణలలో గూడా సత్యంలేదన్నారు ఈ మధ్య నాగార్జునసాగర్ కాలువ ప్రారంభోత్సవానికి రు. 20 వేలు ఖర్చుచేయబడలేదని ప్రభుత్వం కేవలం రు 800 ఖర్చు చేసినదని కంట్రాక్టర్లు కొంత మొత్తాన్ని భరించారని శ్రీ అల్లూరి అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టుకై వర్తమాన సంవత్సరానికి రు. 5 లక్షలుప్రత్యేకింపబడినాయని 1960 - 61 బడ్జెటులో రు. 60 లక్షలు అలాట్ చేయబడినాయని అన్నారు. షెడ్యూలు ప్రకారం ఈ ప్రాజెక్టు నిర్మాణపు పని సాగగలదనివివరించారు. ఈప్రాజెక్టుకై మొత్తం అంచనావేయబడినవ్యయం రు. 15 20 కోట్లు. కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్ వంశధారా ప్రాజెక్టు ముసాయిదాను ఆమోదించివదని తప్రాజెక్టు నిర్మాణం గూర్చి ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయని ఏప్రిల్ నెల ఆఖరులో ఉభయరాష్ట్రాలముఖ్యమంత్రులు, ఆర్థిక, పి.డబ్ల్యు.డి మంత్రులసమావేశం జరుగుతుందనిఅప్పుడు దాన్నిగూర్చి ఒక ఒప్పందం సాధ్యము కావచ్చునని వీరు తెలిపారు

నెల్లూరు జిల్లాలోని కన్నపురం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభింపబడినదని శ్రీ అల్లూరి తెలిపారు. 8 అడుగులనుండి 6 అడుగులకు ధవళేశ్వరం ప్రాజెక్టు పట్టర్ల ఎత్తు పెంచేవిషయమై ఇందుకు రు. 2.15 కోట్లు అవసరమని స్థానిక ప్రజలు ఆర్థికంగా ముందుకు వచ్చిన ఈ స్కీము అమలు పరచబడగలదన్నారు. మూడవ ప్రణాళికలో సోమశిల ప్రాజెక్టు చేర్చబడగలదనిఆశించారు.

శ్రీశైలం సిద్ధేశ్వరం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు. వ్యవసాయానికి మైనర్ ఇరిగేషన్ పథకాలుగూడా చాలా అవసరం.విశాఖపట్నం శ్రీకాకుళంజిల్లాలలో గండ్లుపడ్డ చెర్వులు 583 ఉన్నాయి. ఐదేళ్లలో ఇవి మరమ్మత్తు చేయబడగలవు. ప్రభుత్వం డ్రైనేజికై ప్రత్యేక డివిజన్‌ను ఏర్పరుస్తున్నది. ఇందుకుగాను రు. 8.5 కోట్లు బడ్జెటులో సమకూర్చబడ్డాయి.

రోజుకు వెయ్యిమందికి సందర్శించే హెల్త్ మ్యూజియం

ఆరోగ్యమంత్రి ఆహ్వానంపై మంత్రులు, శాసన సభ్యుల సందర్శన

హైద్రాబాద్, మార్చి 23

నిన్న ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఆహ్వానాన్ని అందుకొని మంత్రులు, శాసన సభ్యులు, మండలి సభ్యులు పబ్లిక్ గార్డెన్స్‌లోని హెల్తు మ్యూజియంను సందర్శించారు. స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు కూడా హాజరు అయ్యారు. ఆరోగ్య శాఖ డైరెక్టర్ డా॥ సి. ఆర్. నాయుడు ఇతర అధికారులు వారికి మ్యూజియంలోని విశేషాలను తెలియజరిచారు. పారిశుద్ధ్యాన్ని పరిశోధిస్తూ అంటువ్యాధుల నుండి దూరం కాగల విజ్ఞానం అందించేందుకుగాను ఇలాంటి మ్యూజియంలు ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు కావాలని శాసన సభ్యులు పలువురు అభిప్రాయం వెల్లడించారు.

కరీంనగర్‌లో ఒక మ్యూజియము ఉన్నట్లు ఆరోగ్య శాఖ డైరెక్టరు తెలిపారు. నిజామాబాద్‌లో కూడా ఏర్పాటు చేయడానికి భూమి సంపాదించబడిందనీ పదివేలు ప్రోగు చేయబడ్డాయనీకూడా ఆయన వివరించారు. ఆదిలాబాద్‌లోకూడా యీవిషయమై కృషి ప్రారంభమైంది.

సామాన్య ప్రజానీకానికి ఆరోగ్యం గురించిన విద్యను వ్యాప్తిచేయటంలో హైద్రాబాద్‌లోని ఆరోగ్యప్రదర్శనశాల ముఖ్యమైన సాధనగా పనిచేస్తున్నది "చూస్తేనే నమ్మకం" అన్న సుప్రసిద్ధ నానుడి ఆధారంగా యీ ఆరోగ్యప్రదర్శనశాల అభివృద్ధిచేయబడింది.

ఈఆరోగ్యప్రదర్శనల ముఖ్య సాధనంగా ఆరోగ్య విద్య ఆరోగ్యవిషయాలనుగురించి అందుబాటులోవున్న విజ్ఞానమూ, ప్రజల నిత్యమూ అభ్యసిస్తున్న వాటికి మధ్యయేర్పడివున్న ఖాళీని భర్తీ చేయటానికి సహాయపడుతుంది.

అందుకే ఆరోగ్య విద్య చాలా అవసరమైంది. ఈసందర్భంలోనే నాయకులు, పరిపాలకులు, సాంకేతిక నిపుణులు, కమిషనర్లు,పురపాలక సభ్యులు విద్యావిధానంద్వారా ఆరోగ్యసమస్యలను పరిష్కరించవలసిన అత్యవసరాన్ని గురించి నొక్కిచెప్పారు. అదిగాక సమాజం, కుటుంబం, తమ స్వంత ఆరోగ్యం గురించి ప్రజలే బాధ్యత వహించటానికి కూడా ఇదే కారణం అవుతుంది.

ఈ ఉద్దేశాలను దృష్టిలో వుంచుకునే హైద్రాబాదులోని ఆరోగ్య ప్రదర్శనశాలను అభివృద్ధి పరచటము జరిగింది. ప్రజారోగ్యము గురించి పౌరులకు విద్యగరపటములో యీ ప్రదర్శనశాల ఆశించిన పాత్రకు మించి అమకూలించింది. అనేక మంది విదేశయాత్రికులను ఆకర్షించింది. దీనిప్రతిభ ఎంతోదూరము విస్తరించింది. నగరం సందర్శించ వచ్చిన విదేశ వైద్యనిపుణులు అందరూ "తప్పకుండా చూడవలసిన" ఆరోగ్య ప్రదర్శనశాలగా యిది వినుతికెక్కింది. సగటున ప్రతిరోజూ 1000మందయినా సందర్శిస్తుంటారు. ఆదివారము, సెలవు దినాల్లో అయితే 3000కు మించుతుంది. ప్రతి బుధవారము సాయంత్రము ప్రత్యేకముగా స్త్రీలకు అవకాశము కల్పించబడింది. అదేరోజున స్త్రీలకు ప్రత్యేక ప్రాముఖ్యతతో కూడుకున్న ప్రసూతి రక్షణ, పిల్లల ఆరోగ్యము, కుటుంబ నియంత్రణ, ఇతర విషయాలపైగల ఫిల్ము ప్రదర్శనలు యేర్పాటు జేయబడుతుంటాయి.

అంతేకాకుండా యీప్రదర్శనశాల వైద్య విద్యార్థులకు, నర్సులకు, హెల్తు విజిటర్లకు, హెల్తు ఇనస్పెక్టర్లకు, ఇతర అన్నిరకాల ఆరోగ్య సిబ్బందికి శిక్షణా కేంద్రముగాకూడ పనిచేస్తోంది. వీటితో పాటు అనేక విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, గ్రామసేవిక, సేవకులకు ఆరోగ్యము గురించి విద్య గరుపుతోంది. వీరు శిక్షణాకాలములో తప్పకుండా యీప్రదర్శనశాల చూసి మరీవెళ్ళాలి.అలాంటి నియమబంధన వుంది కూడ.

ఉర్దూ కేవలం ముస్లింల భాష అనుకోవడం భ్రమ

నగరసభలో కాశ్మీరు ప్రధాని శ్రీ బక్షీగులాం మహమ్మద్ ప్రసంగం

హైద్రాబాదు, మార్చి 23

"ఇదారాయే- ఆదబియాతెఉర్దూ" వారిచేత రూ. 1.25 లక్షల వ్యయంతో సోమాజిగూడలో నిర్మింపబడిన "ఐవాన్-ఉర్దూ" భవనానికి నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేస్తూ, జమ్మూ- కాశ్మీరు ప్రధాని శ్రీ బక్షీ గులాంమహమ్మద్ "ఉర్దూ మహమ్మదీయుల భాష అనుకోవటం భ్రమ అని, అది భారత దేశంలోనే పుట్టిన దగుటచేత కాశ్మీరము మొదలుకొని కన్యాకుమారి వరకు జనులందరిచేత వ్యవహరింపబడుచున్నద"న్నారు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచ్చర్ ఈ సభకు అధ్యక్షత వహించారు.

గత ముప్పై యేండ్లుగా ఇదారాయె అదబియాతె ఉర్దూ సంస్థ చేస్తున్న కృషిని శ్రీ బక్షీ కొనియాడుతూ, అది ఇంతవరకు వివిధ విషయములపై సేకరించిన 25 వేల పుస్తకములను, 5 వేల హస్తలిఖిత పుస్తకములను తిలకించారు. కాశ్మీరు, ఢిల్లీ, బెంగాల్, కరాచీ ప్రాంత జనులకు సంబంధించిన దగుటచేత ఈ సాహిత్య మమూల్యమైనదన్నారు.

ఉర్దూ భాష గురించి ప్రస్తావిస్తూ శ్రీబక్షీ అది హిందూ మహమ్మదీయులిద్దరికి చెందినదన్నారు దీని అభివృద్ధికై ఈ రెండు తెగలవారు కృషి చేశారన్నారు.

హిందువులు- మహమ్మదీయులు ఉర్దూ భాషాభివృద్ధికై అశ్రాంతశక్తితో కృషిచేశారనుటకు రతన్నాథ్ సర్షార్, డా॥ ఇఖుబాల్, చక్‌బస్తు, బ్రిజ్‌మోహన్ కైఫ్, సర్ తేజ్‌బహదుర్ సప్రూ మొదలుగాగల పేర్లే నిదర్శనమన్నారు. భారత దేశ విభజన జరిగినట్లు ఉర్దూ విభజన జరుగుట అసాధ్యమైనదన్నారు. అట్టి విచక్షణాయుత మనస్తత్వం భాషకే గొడ్డలి పెట్టన్నారు. భారతదేశం అనాదిగా వివిధ భాషలకు, సంస్కృతులకు, నాగరికతలకు కూడలిగా వుంటూ వచ్చిందన్నారు. ఇప్పటికి భారత దేశముపై గ్రీక్, సిరియన్, పరిషియా, పశ్చాత్తు దేశపు ప్రభావాలున్నాయన్నారు. ఈ కారణంచేతనే ప్రస్తుత ప్రపంచంలో మన సంస్కృతికొక ప్రత్యేకత కలదన్నారు. హిందీ-ఉర్దూ అన్న సమస్యలు అర్థరహితమైనవన్నారు. బ్రిటిషువాళ్ళు కాలంలో ఇంగ్లీషే అధికారభాష ఐనా ఇప్పుడు కూడ భారతప్రజలు దాని ఉపయోగకత్వాన్ని గుర్తించి దానికి ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. విదేశ భాషయైన ఇంగ్లీషునే భారత ప్రజలు తమదిగా వ్యవహరిస్తున్నప్పుడు- భారతావనిలోనే ఉద్భవిల్లిన ఉర్దూను భారతీయులు చిన్న చూపు చూచుటలో అర్థంలేదని బక్షీ పేర్కొన్నారు.

బ్రిటిషువాళ్ళుమన దేశమునకురాక పూర్వం మన దేశపు అధికార భాష ఫారసీయై యుండెననియూ - ఆరోజుల్లో భారతీయులు ఫారసీలో ప్రావీణ్యతను గడించేవారనియు ప్రఖ్యాత ఉర్దూకవి, చక్‌బస్తు, ఫారసీలో కూడ గొప్పకవి అనియు ఆయన చెప్పారు.

ఫారసీలో అలంకారశాస్త్రమయిన "దివానె - వాఫిజాను" ఒక కాశ్మీరు పండితుడు అనువదించాడని కూడ బక్షీ తెలిపారు.

ఉర్దూ ప్రాముఖ్యాన్ని గుర్తించి తెలుగు - ఉర్దూ అకాడమీని ఏర్పరచినందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. ఈ సంస్థ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వము తగినంత సహాయము చేయగలదని ఆశిస్తూ - కాశ్మీరు అధికారభాష ఉర్దూ ఐనందున కాశ్మీరు ప్రభుత్వము కూడ ఈ సంస్థ అభివృద్ధికితద్వారా ఉర్దుభాషాభివృద్ధికి తోడ్పడగలదని బక్షీ పేర్కొన్నారు.

భారతీయుల కృషివల్లనే ఉర్దూ భాష అస్తిత్వములోకి వచ్చినదని తన అధ్యక్షోపన్యాసంలో గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ అన్నారు.

ఈనెల 29 న ఢిల్లీకి నాసర్ రాక

భారతదేశంలో 12 రోజుల పర్యటన

కొత్తఢిల్లీ, మార్చి 23

ఈనెల 29 న భారత దేశములో 12 రోజుల పర్యటనకై వస్తున్న ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు గమాల్ అబ్దుల్ నాసర్ కు ఘనమైన స్వాగతం ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

నాసర్ భారత దేశ పర్యటనలో ఆతనివెంట కేంద్ర శాస్త్రీయ పరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాలమంత్రి హుమాయూన్‌కబీర్ ఉండగలరు. ఈతనికి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ప్రధాని నెహ్రూ కేంద్ర ప్రభుత్వ మంత్రులు ఢిల్లీమేయర్ సైనిక ప్రధానాధికారులు కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు దౌత్యవర్గాలప్రతినిధులు పాలం విమానాశ్రయంలో స్వాగతం చెప్పుతారు. బొంబాయి, ఢిల్లీ, మద్రాసులందు వీరికి పౌర సన్మానం జరుపబడుతుంది. అలీగర్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ డిగ్రీ బహూకరిస్తూంది.

ఢిల్లీలో రెండురోజులున్న తర్వాత 31న నాసర్‌ల అలీగర్ కు బయలుదేరుతారు. తాజ్‌మహల్‌ను భార్రాను చిత్తరంజన్ కర్మాగారాన్ని బెంగుళూరు పూనా నగరాలను దర్శిస్తారు.

బనారస్ చీరెలు

వివాహాలకొఱకు గొప్ప స్టాకువచ్చినది.

దయచేసి ఒకసారి రాగలరని ప్రార్థన.

నీలకంఠం నర్సింలు

బట్టలరుణం

కోఠి, సుల్తాన్ బజార్, హైద్రాబాదు.

A. A.

శ్రీ కె.ఎం.ఎస్. రెడ్డి

ఇన్‌కంటాక్స్‌కమీషనరుగాప్రొమోటయి కేరళకు బదిలీ చేయబడిన శ్రీ కె.ఎం.ఎస్. రెడ్డి 23 న రిలీవు అయినారు. ఇన్‌కంటాక్స్ శాఖలో యీ ఉన్నత పదవిని పొందగలిగిన కొద్ది మంది ఆంధ్రులలో శ్రీ రెడ్డి ఒకరు. వీరు 1936 లో ఈశాఖలో చేరారు. రెవిన్యూ పౌరవ్యయాలశాఖ మంత్రిగా శ్రీ బి. గోపాలరెడ్డి కేంద్రంలో ఉన్నందున ఈశాఖలోఆంధ్రులకెక్కువ అవకాశాలు లభించగలవని ఆశించబడుతున్నది. శ్రీ రెడ్డి కాక ఈ ఉన్నత పదవిలో ఉన్న ఆంధ్రులు: శ్రీ ఎస్. ఎ.ఎల్. నారాయణరావు(బొంబాయి) శ్రీ పి. మాధవరావు (ఢిల్లీ).

పాకిస్తాన్‌కు బెరుబరి ప్రాంతం మార్పిడి

సుప్రీం కోర్టు సలహా పాటింపబడగలదని ప్రధాని నెహ్రూ వివరణ

కొత్తఢిల్లీ, మార్చి 23

మన భూభాగాల ఇతర దేశాలకు మార్చే విషయంలో ప్రభుత్వం సుప్రీం కోర్టు సలహా ప్రకారం నడచుకొనగలదని ప్రధాని నెహ్రూ నేడులోకసభలో అన్నారు.

పాకిస్తాన్‌కు బెరుబరీ ప్రాంతాన్ని మార్చే విషయంలో ఇదే పద్ధతిని అనుసరించగలదని స్పష్టంచేశారు.

సుప్రీం కోర్టు ఈ ప్రాంతం మార్పిడికై రాజ్యాంగాన్ని సవరించవలసి ఉంటుందని సూచించినది.

శ్రీ కరంసింగ్

ఫ్రాంటియర్ భద్రతాదళాలకు నాయకత్వం

శ్రీనగర్, మార్చి 23

గత ఏడాది అక్టోబర్ 20 న పైనా సైనికులచే ఖయిదీగా పట్టుకొబడిన భారతసరిహద్దు పోలీసుదళం డిప్యూటి సూపరింటెండెంటు శ్రీ కరంసింగు ఇప్పుడు ఫ్రాంటియర్ జిల్లాలో భద్రతా దళాలకు నాయకత్వం వహించనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది

అమృతసర్‌లో చికిత్స పూర్తయి ఇటీవలనే శ్రీ కరంసింగు యిక్కడకు వచ్చారు. త్వరలోనే ఆతడు లెహ్‌కుపోతారు.

వైద్యశాఖలోని గొప్పవ్యక్తి

డాక్టర్ రూప్‌కరన్

(గుల్జార్ హౌస్- హైదరాబాద్)

వ్రాయుచున్నారు. డాక్టర్ లుఖ్మాన్‌గారితో నాకు ప్రథమ పరిచయములోనే నాకు చాల సంతోషముకలిగినది ఇట్టివ్యక్తితో పరిచయ భాగ్యము (రెఫ్రాక్షన్) నేత్ర పరీక్షా నిపుణత్వములో అమోఘ శక్తి కలవారు ఒకరి ద్వారా నేనుకూడ వీరివద్ద దృష్టి బాగుచేయించుకొను అవకాశము కలిగినది. డాక్టర్ లుఖ్మాన్‌గారు నా కంటిపరీక్షచేసి ఒక అద్దముల జోడు ఎన్నిక చేసిరి. వీటిని నేను వాడుచున్నాను. కండ్లు బరువే కాని, కష్టమే కాని ఏ మాత్రము లేదు. మనక ఏమాత్రం లేక శుభ్రముగా, వెలుతురుగా, సౌఖ్యదాయకముగా నున్నది. కావున ఎల్లరకు నా సలహా ఏమనగా డాక్టర్ లుఖ్మాన్‌గారి సేవలంది తాము కూడ లాభము పొందగలరు. వీరి సేవ మనకు చాలలాభదాయకము. వీరు విజయవంతమైన జీవితముతో చిరకాలము ఉండవలెనని ప్రార్థిస్తున్నాను.

(సం) ఎస్. రూప్‌కరన్

తేది 22-1-60.

మీరుకూడ మీనేత్రపరీక్షకొరకు రాష్ట్రపు ప్రఖ్యాత అనుభవ నేత్ర పరీక్షకులు డాక్టర్ లుఖ్మాన్‌గారి సేవలందుడు.

డాక్టర్ అవండి!

మీరు ఇంటివద్ద కూర్చునే పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వంచే రిజిష్టరు కాబడిన కాలేజి నుంచి డిప్లొమాను పొందవచ్చును.

ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి:

INDIAN INSTITUTE OF HOMEOPATHY

(H-30) GoalBagh, Amritsar.

వికారి సం॥ ఫాల్గుణ బ॥ ద్వాదశి
ప 3-39 ధనిష్ఠ రా 7-28
రా వ 2-32 మొ: 4.6 వరకు
(శాలివాహన శకము: 4-1-1882)
1960 మార్చి 24 గురువారము

"ఏనరుడు మానసము ధృతినూన నుచితవృత్తి నుండు నుదిల గొనక యొరైనను నెయ్యది యేనియు వానికి దుర్లభములేదు వసుధాధీశా!"

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 మార్చి 24

గురువారము

స్టేటు బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

కొన్ని రోజులనుండి మన దేశములో స్టేటుబ్యాంకు ఉద్యోగులు సమ్మె జేయుచున్నారు. ఈ సమ్మెకు సంబంధించిన వివాదాంశాలను బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన యేర్పాటు గావించిన ఒక జాతీయ ట్రిబ్యునల్‌కు నివేదించుచు కేంద్ర ప్రభుత్వ కార్మికమంత్రి లోకసభలో ఒక ప్రకటనను గావించియున్నారు. అంతేగాక యీ సమస్య జాతీయ ట్రిబ్యునల్‌కు నివేదించ బడుచున్నందు వలన, యీ సమ్మెను కేంద్రప్రభుత్వము నిషేధించినదికూడ. కాని తమ జనరల్ కౌన్సిల్ సమావేశమై, నిర్ణయము చేయునంత వరకు యీ సమ్మె కొనసాగ గలదని ఉద్యోగుల ఫెడరేషన్ కార్యదర్శి ప్రకటించి యున్నారు. ప్రస్తుత పరిస్థితిలో సమ్మె కొనసాగుట భావ్యము కాజాలదు. అందుచేత వెంటనే ఉద్యోగులు తమ సమ్మెను ఉపసంహరించుకొనుట బాగుండగలదు.

కేంద్ర కార్మికమంత్రి లోకసభలో చేసిన ప్రకటనయందు కొన్ని సంగతులు తెలిపియున్నారు. మొట్టమొదటి సారి మార్చి 16వ తేదినాడు ఉద్యోగుల ఫెడరేషన్ ప్రతినిధులు తమను కలుసుకొని, ఫెడరేషన్ తీర్మానము ప్రతిని అందజేసియుండిరనియు, ఆసందర్భమున తాము వారితో సంప్రదింపులను గావించియుంటిమనియు, ఆసంప్రదింపుల ఫలితముగా సమ్మె నివారింపబడగలదనియు తాము ఆశించియుంటిమని కేంద్ర కార్మికమంత్రి గారు తెలియజేసినారు. మార్చి 19 వ తేదినాడు సమ్మె ప్రారంభమైనది. అనగా కేంద్రప్రభుత్వానికి యీ విషయమై యిచ్చిన నోటీసు వ్యవధి ఆరు రోజులు మాత్రమేనని వెల్లడి యగుచున్నది. ఇటువంటి పరిస్థితులలో సమ్మెను యింకను కొనసాగించుట భావ్యముకాజాలదు.

ట్రిబ్యునల్ యేర్పాటును గురించి జరిగిన ప్రకటనలో, ట్రిబ్యునల్ ఆలోచించవలసిన సమస్యలు పూర్తిగా వివరింపబడినవి. ఈ సమస్యలు సమగ్రమైయున్నవని చెప్పవచ్చును. ఇందులో బ్యాంకులు మరియు వాని ప్రాంతాల వర్గీకరణ, వేతనపుస్కేళ్ళు, కరువుభత్యము, ప్రావిడెంటుఫండు, పెన్షన్ మరియు గ్రాట్యుయిటీ, సెలవు నిబంధనలు, పని జేయవలసిన వేళలు, అదనపు సమయానికి సంబంధించిన అంశాలు, వైద్య సహాయము మరియు అందుకు కాగలఖర్చు, ఉద్యోగులదుస్తులు, యునిఫారంలు, సీనియారిటీ పట్టికలు సిద్ధముచేయవలసిన అవశ్యకత, ఉద్యోగవిరమణ వయసు, ట్రిబ్యునలుపరిష్కారమువర్తించు ఉద్యోగుల వర్గీకరణ, సస్పెన్షన్ కాలములో ఉద్యోగులకు యీయవలసిన భృతి, ఉద్యోగమునుండి తొలగించుటకు అనుసరించవలసిన విధానము, క్రమశిక్షణ చర్యవిధానము, ట్రిబ్యునలు అవార్డు అమలులోనికి వచ్చు తేది నిర్ణయము, పూర్వ నియమాలనే కోరుకొనుటకు ఉద్యోగులకు స్వాతంత్ర్యము, ప్రస్తుత అవార్డులోనిలోపములు, చిక్కులు, బ్యాంకింగు పరిశ్రమ వ్యాప్తి, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగు సౌకర్యాలు, స్టేటు బ్యాంకు ప్రత్యేక అవసరాలు, మరియు పైసమస్యలకు సంబంధించిన యితర విషయాలు చేరియున్నవి. ఈ విషయాలను పరిశీలించినపుడు ట్రిబ్యునలు విచారణకు విశాలమైన పరిధి కల్పించబడినదని వెల్లడియగుచున్నది. అందుచేత ట్రిబ్యునలు విచారణ విజయవంతముగా జరుగునట్లు బ్యాంకు ఉద్యోగులు సహకరించి, తమ సమస్యలను, చిక్కులను ట్రిబ్యునల్‌కు నివేదించి యీ సమస్యా పరిష్కారానికి తోడ్పడగలరని ఆశించుచున్నాము.

లోకసభలో నొక సభ్యుడు ప్రసంగించుచు, యిప్పటి వరకు జరిగిన సమ్మెలో పాల్గొనిన ఉద్యోగులమీద పగదీర్చుకొను ప్రయత్నాలు జరుగకూడదనియు, ఈవిషయమై కేంద్రప్రభుత్వము హామీ నీయవలసి యుండుననియు ఉద్ఘాటించినారు. కేంద్రకార్మికమంత్రిగారు సమాధానము చెప్పుచు పగదీర్చుకొనుప్రయత్నము యేమియును జరుగదని స్పష్టము చేసియున్నారు. అందుచేతగూడ యీసమ్మె విరమణ తత్క్షణమే జరుగుట అవసరము. రిజర్వుబ్యాంకు ఉద్యోగుల వివాదాంశాలుగూడ యీ ట్రిబ్యునల్‌కే విడిగా నివేదించుట జరుగగలదని కేంద్రకార్మిక మంత్రిగారు ప్రకటించినారు. రిజర్వుబ్యాంకు ఉద్యోగులకు సంబంధించిన విచారణీయాంశాలనుగూడ రెండు తరగతులుగా ప్రకటించుట జరిగినది.

చీటికిమాటికి సమ్మెలుచేయు మనస్తత్వము సరియైనదికాదు. ఇటువంటి సమ్మెలవలన ప్రజలకు కలుగగల యిబ్బందిని, దేశఉత్పత్తికి కలుగగల ప్రతిబంధకములను యీసమ్మెలు చేయువారు గమనించవలసి యుండును. పరస్పర సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కరించుకొనుటయే ఉత్తమమార్గమని గమనించవలసి యుండును. సమ్మెల వలన కలుగగల ఫలితాల ప్రభావము ప్రజలమీద పడుచున్నదను సత్యమునుసమ్మెలను జేయువారు గమనించవలసి యుండును. ఉద్యోగులు మరియు ప్రభుత్వమే గాక, మరొక పక్షముగూడ కలదని గమనించినప్పుడు తొందరపడి సమ్మెలు జేయుట వాంఛనీయముకాదని వెల్లడి యగుచున్నది. కావున స్టేట్ బ్యాంకు ఉద్యోగులు తమ సమ్మెను ఉపసంహరించుకొనగలరని ఆశించుచున్నాము.

కేంద్రంలోని పాలక విషయాల్లో లోపాలు

అజ్మాయిషీ సంఘం తీసుకొన్న చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 23

కేంద్రంలోని పాలక వ్యవహారాల అజ్మాయిషీ సంఘం పబ్లిక్ అకౌంట్ల సంఘం, అంచనాల సంఘాలవంటి పార్లమెంటరీ సంఘాలు సమర్పించిన నివేదికల పరిశీలనను ప్రారంభించింది. ఆ సంఘాలు తమ నివేదికల్లో పేర్కొన్న లోపాలను సవరించడానికి గాను ఆసంఘం ఆనివేదికలను పరిశీలిస్తున్నది

1959లో పబ్లిక్ అకౌంట్ల సంఘం ఆ సంవత్సరంలో నివేదించిన 53 సందర్భాలను వివిధ మంత్రిత్వశాఖలకు తెలియజేసి వాటిలో అవినీతి సంబంధాలున్నవేమో పరిశీలించాలని కోరింది.

ఒక్కొక్క మంత్రిత్వశాఖలోనూ, ప్రభుత్వ శాఖలోనూ, అవినీతి నిరోధానికి జరిగే కృషిని యీ శాఖ నిర్దేశిస్తుంది. దానినిఅదుపులో పెడుతుంది. అవినీతి నిరోధానికి న్యాయశాస్త్ర నిబంధనలను మెరుగు పరచడానికి కూడ చర్యలు తీసుకున్నారని తమ వార్షిక నివేదికలో ఆసంఘం పేర్కొన్నది.

లంచాలు యివ్వచూపడం నేరమే. అయితే లంచాలు యిచ్చినవారు ఆ విధంగా సాక్ష్యం ఇస్తే వారికి రక్షణ కల్పించబడుతుంది. అవినీతి నేరాలు రుజువైన సందర్భాలలో యిప్పుడు తప్పనిసరిగా కనీసం ఒక ఏడాది జైలుశిక్ష, లంచం పుచ్చుకొన్న మొత్తం నిష్పత్తినిబట్టి జరిమానా విధించబడతాయి ప్రభుత్వోద్యోగులన్న వారిలో పబ్లిక్ కార్పొరేషన్ల యొక్క, ప్రభుత్వం నెలకొల్పిన సంస్థలయొక్క ఉద్యోగులనుకూడ చేర్చడానికి ఆపదం యొక్క నిర్వచనం విస్తృతం చేయబడింది.

ప్రభుత్వోద్యోగి వెయ్యిరూపాయలకు మించిన విలువగల క్రయవిక్రయాలావాదేవీలు అధికారం పొందిన వ్యాపారిద్వారాగాని యితర ప్రాంగాని జరిపినా ప్రభుత్వానికి తెలియజేయాలి. ఆఉద్యోగి అధికారంపొందని వ్యాపారి ద్వారా మొత్తానికి క్రయవిక్రయాలు జరపడానికి ప్రభుత్వం యొక్క పూర్వానుమతిని పొందాలి.

రిటైరైన ఉద్యోగులు

రిటైరైన తర్వాత తిరిగి ఉద్యోగాలు పొందే విషయంలో ఒకటవ తరగతి ఉద్యోగి రిటైరైనప్పటినుంచి రెండు సంవత్సరాలలోగా ప్రభుత్వం యొక్క పూర్వానుమతి పొందనిదే వాణిజ్య సంస్థలలో ఉద్యోగాలు స్వీకరించరాదు. ఉద్యోగి రిటైరు అయిన తర్వాత కూడ రిటైరు కావడానికి నాలుగు సంవత్సరాల ముందుజరిపిన దుర్నీతిచర్యలకు చర్యతీసుకోవచ్చును

ఒకటవ తరగతి ఉద్యోగుల కుమారులు. కుమార్తెలు, ఆ ఉద్యోగికి అధికార లావాదేవీలుగల ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాలలో చేరదలిస్తే ఆ ఉద్యోగులు అందు నిమిత్తం ప్రభుత్వం యొక్క పూర్వానుమతిని పొందాలి.

1956 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి 1959 డిసెంబరు ఆఖరు వరకూ యీ సంఘం 32,178 ఫిర్యాదులనూ, 48,059 అజ్మాయిషీ కేసులను పరిశీలించింది. మొత్తం 118మంది గెజిటెడ్ ఉద్యోగులూ, 1546 మంది నాన్ గెజిటెడ్ఉద్యోగులపై బర్తరఫ్ తొలగించి, నిర్బంధ పదవీ విరమణ, హోదా తగ్గించుచర్యలు తీసుకోబడ్డాయి. 222మంది గెజిటెడు ఉద్యోగులపైన 41.9 నాన్ గెజిటెడు ఉద్యోగులపై స్వల్పమైన చర్యలు తీసుకోబడ్డాయి.

1959వ సంవత్సరంలో లోగడ సంవత్సరం బకాయి ఉన్నవాటితో కలిపి, వచ్చిన 10,649 ఫిర్యాదులలో 2816 ఫిర్యాదులు గెజిటెడు ఉద్యోగులకూ 22శాతం- 8888 ఫిర్యాదులు నాన్ గెజిటెడు ఉద్యోగులకూ సంబంధించినవి- 78శాతం- వాటిలోనూటికి 55 వంతుల ఫిర్యాదులు విచారణ జరపకుండానూ లేక విచారణ జరిపిన మీదట నిలవక పోయినందున వదులుకోవడం జరిగింది.

ఋజువైన కేసులు: 8. శాతం

సమీక్షాకాలంలో 264 కేసులలో ప్రాసిక్యూషనులు దాఖలు చేయబడ్డాయి. 232 కేసులలో న్యాయస్థానాలు తీర్పులిచ్చాయి. అందులో 190 కేసులలో ముద్దాయిలపై చర్యలుతీసుకోవడం జరిగింది. దానితో అట్టి కేసుల శాతం నూటికి 81కి పెరిగింది. చర్య తీసుకోబడిన వారిలో 10 మంది గెజిటెడు ఉద్యోగులూ. 108మంది నాన్ గెజిటెడు ఉద్యోగులూ, 75 మంది ఇతరులూ. పై కేసుల సందర్భంలో న్యాయస్థానాలు మొత్తం 2,68,890 రూపాయల జరిమానా విధించాయి. 363 కేసులు డిపార్టుమెంటుద్వారా నిర్ణయం అయినాయి. వీటిలో 325 కేసులలో శిక్షలు విధించడం జరిగింది. అంటే శిక్షలుపడ్డ కేసులశాతం 89 5. 235 కేసులలో ప్రభుత్వోద్యోగులపై శిక్షలు విధించబడ్డాయి. 27మంది గెజిటెడ్ ఆఫీసర్లు 291మంది నాన్ గెజిటెడు ఆఫీసర్లు; 7గురు ఇతర పబ్లికు ఉద్యోగులకు యీ కేసులలో శిక్షలు వేయడం జరిగింది.

ప్రభుత్వోద్యోగులపై వచ్చే ఫిర్యాదులను, వాటికి సంబంధించిన కేసులను చూడడానికి ప్రతిమంత్రిత్వశాఖలోను కార్పొరేషనులోను, ప్రభుత్వ ప్రమేయంవున్న సంస్థలలోను ఒక అజమాయిషీ అధికారిని నియమించడం జరిగింది. అఖిలభారత సర్వీసులకు బర్తరపు, తొలగింపు, నిర్బంధఉద్యోగ విరమణ చేయించదలచిన సందర్భాలలో సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసులు: సెంట్రల్ సెక్రటేరియట్ స్టెనోగ్రాఫర్స్‌సర్వీసు. సెంట్రల్ సెక్రటేరియట్ క్లెరికల్ సర్వీసు. కేంద్ర పాలిత ప్రాంతాలకుచెందిన ఉద్యోగులకు సంబంధించిన కేసులన్నిటిని దేశీయాంగ శాఖే చూస్తుంది.

ప్రత్యేక దళాలు

ఆదాయపుపన్ను, కస్టమ్సు డిపార్టుమెంటులలో అవినీతికి సంబంధించిన వ్యవహారాలను ప్రత్యేక డైరెక్టరేట్లు చూస్తూ వుంటాయి. రైల్వేలకుకూడా ఇటువంటి డైరెక్టరేటు ఒకటి ఉంది. పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరలు హోదాగల సీనియరు ఐ. పి. ఆఫీసరు దీనికి అధిపతి ఇలాగే వర్కు, హౌసింగు నరఫరా మంత్రిత్వ శాఖలోను, సైనిక ప్రధాన కార్యాలయంలోను. ఆర్థిక మంత్రిత్వశాఖలోను కొన్ని దళాలు ఏర్పాటై ఉన్నాయి.

కొత్తకేసులు. పెండింగులోవున్న కేసులతో సహా 3004 మంది ప్రభుత్వోద్యోగులకు (541మంది గెజిటెడు ఆఫీసర్లు, 2350 మంది నాన్ గెజిటెడు ఆఫీసర్లు, 113 మంది ఇతర పబ్లిక్ ఉద్యోగులు) సంబంధించిన కేసులు సమీక్షాకాలంలో పరిష్కరించబడ్డాయి. నిరుడు 2,641 మంది ప్రభుత్వోద్యోగులకు (472మంది గెజిటెడు ఆఫీసర్లు 2117 మంది నాన్ గెజిటెడు ఆఫీసర్లు, 52మంది ఇతర పబ్లికు ఉద్యోగులు) సంబంధించిన కేసులు పరిష్కరించబడ్డాయి. సమీక్షాకాలంలో 10 మంది గెజిటెడు ఆఫీసర్లతోసహా 120 మంది ప్రభుత్వోద్యోగులకుకోర్టువారుశిక్షలు వేశారు.

1959 లో దర్యాప్తుచేసిన కొత్త కేసులలో 1164 మంది ప్రభుత్వోద్యోగులు ఇరుక్కున్నారు. వారిలో 207 మంది గెజిటెడ్ ఆఫీసర్‌లు ఉన్నారు. అంతకుక్రితం సంవత్సరంలో దర్యాప్తు చేసిన కొత్తకేసులలో 185 మంది గెజిటెడ్ ఆఫీసర్‌లతో సహా 968 మంది ప్రభుత్వోద్యోగులు ఇరుక్కున్నారు. 1959 వ సంవత్సరపు కొత్తకేసులలో గెజిటెడ్ ఆఫీసర్‌లతో తుల్యమయిన హోదాగల 28 మంది యితర పబ్లికు ఉద్యోగులు కూడా తగులుకున్నారు.

1959లో44సందర్భాల్లో నేరస్థులను పట్టుకోడానికి పన్నుగడ పన్నడము జరిగింది. తద్వారా 48 మంది ప్రభుత్వోద్యోగులను ప్రత్యక్షంగా లంచం పడుతుండగా పట్టుకున్నారు. వీరిలో 37 మంది రైల్వే మంత్రిత్వ శాఖకు, 5 గురు రవాణా కమ్యూనికేషన్‌ల మంత్రిత్వశాఖకు, ఇద్దరువిద్యాశాఖకు చెందినవారు, వర్కు, గృహనిర్మాణ సరఫరా మంత్రిత్వశాఖ, రక్షణ శాఖ, ఆహారవ్యవసాయ,ఆర్థికశాఖలకుచెందిన వారు తలాఒకరూ ఉన్నారు.

వెనిగళ్లలో జాతీయ కార్మికుల సభ

కాంగ్రెసులో చేరి ఆశయాల్ని బలపరచాలని నిర్ణయం

(స్వ.వి)

గుంటూరు, మార్చి 23

గుంటూరు తాలూకా వెనిగళ్ల గ్రామ హరిజనవాడలో శ్రీ తమ్మారంగారెడ్డి, (ఏ.పి.సి.సి. సభ్యుడు) అధ్యక్షతన హామిలటాన్ టెక్స్‌టయిల్స్ మిల్లు నంబూరు పి.యల్.టి.డి. కంపెనీ జాతీయ కార్మికుల సభ 20 న జరిగింది.

ప్రార్థనానంతరము అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి కార్మిక సమస్యలను గూర్చి మాట్లాడుచు, కార్మికులందరు భారత జాతీయ కాంగ్రెసులో చేరి ఐకమత్యంతో సహకరించ వలెనని ఉద్బోధించారు. తదనంతరము గుంటూరు 2 వ మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ భట్రాజు కృష్ణమూర్తి ట్రేడ్‌యూనియన్ వుద్యమములను గూర్చి మాట్లాడుచు కార్మికులందరు ఐక్యతతో సమస్యలను పరిష్కరించుకొనుటకు ప్రయత్నించ వలసినదిగా కోరారు స్థానిక కార్మిక పెద్దలు శ్రీ నంబూరు బెంజమెన్, శ్రీ కందేల యోహాను, శ్రీ బుల్లా కోటయ్య, కె. నీలాంబరం, (మేస్త్రీలు),కాంగ్రెసు సంస్థను బలపర్చవలసిందిగా ఉపన్యసించారు. తరువాత యీ క్రింది తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించడమైనది.

ప్రస్తుతము చాలామంది కార్మికులు వయోవృద్ధులై, పనిచేయలేని పరిస్థితులలో ఆర్థిక సహాయము లేక కడు దీనపరిస్థితులలో యున్నారు. అలాంటి కార్మికులందరికి ప్రస్తుత కేరళ ప్రభుత్వము పెట్టు శాసనము వలె ఓల్డేజి పెన్షన్ శాసనమును ప్రభుత్వమువారు వెంటనే అమలుచేయ వలసినది.

కార్మికులకోసము వేజ్ బోర్డు కమిటీ సిఫార్సులద్వారా అఖిలభారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. రామానుజం చేయుచున్న కృషికి అభినందించుచు సదరు సౌకర్యములను మేనేజిమెంటువారు వెంటనే అమలు పర్చుటకు ప్రభుత్వమువారు తగుచర్య తీసికొనవలసినది.

తరువాత శ్రీ వున్నం కృపానందం (హేమలతా టెక్స్‌టయిల్స్ లిమిటెడ్, నేషనల్ వర్కర్సు యూనియన్ సెక్రటరీ, డి.సి.సి. మెంబరు, వందన సమర్పణతో సభ ముగిసెను.

8 మందితో నూత్న సింహళ మంత్రివర్గం

"హానీహాని" మెజార్టీకూడా లేకుండా యు. ఎన్. పి. పక్షం అధికార స్వీకరణ

కొలంబో, మార్చి 23

యునైటెడ్ నేషనల్ పార్టీ నాయకుడు శ్రీ డడ్లీసేనానాయకే ప్రధానిగా 8 మంది మంత్రులతో నూతన సింహళ మంత్రివర్గం యీఉదయం 10-30 లకు గవర్నర్ జనరల్ శ్రీ గుణతిలకే ఆధ్వర్యాన ప్రమాణస్వీకారం కావించింది.

మంత్రివర్గంలోని వారు వీరు: డడ్లీ సేనా నాయకే (ప్రధాని), ఆర్. జయవర్ధనే, మాంటేగ్ జయవిక్రమే, బెర్నార్డు అలువిహారే, ఎం.డి. బండా, డా॥ ఎం. సి. ఎం. కలీల్, సెనేటర్ ఎడ్మండ్ కూరే, సెనేటర్ డా॥ ఎం.ఎ పి. పీరిస్.

డడ్లీసేనా నాయకే ప్రధానిగానిన్న ఉదయమే ప్రమాణం స్వీకరించి ఉన్నారు. ఆయన మంత్రివర్గాధ్యక్షత వహించడంతోపాటు రక్షణ విదేశాంగ శాఖల్ని నిర్వహిస్తారు. మంత్రివర్గంలో సీనియర్ మంత్రిఅగు ఆర్. జయవర్ధనే ఆర్థిక, ప్రసార, సమాచార, స్థానిక ప్రభుత్వ, గృహనిర్మాణ శాఖల్ని నిర్వహిస్తారు. శ్రీ ఎం. డి. బండా వ్యవసాయ, ఆహార భూములు, వాణిజ్య వ్యాపారాల శాఖలు నిర్వహిస్తారు. ఆయన రద్దుఅయిన పార్లమెంటులో యునైటెడ్ నేషనల్ పార్టీ నాయకుడుగా ఉండినారు.

విద్యా సాంస్కృతిక వ్యవహారాలు, కార్మిక, పరిశ్రమలు, మత్స్యశాఖలు శ్రీ బెర్నార్డు అలువిహారేకు ఇవ్వబడ్డాయి. ఈయన ఢిల్లీలోని సింహళ హైకమిషనర్ రిచర్డు అలువిహారే సోదరుడు- స్వర్గీయ బండారు నాయకే శ్రీ లంక ఫ్రీడంపార్టీ స్థాపకుల్లో యీతడొకడు. కాని 1956లో విడిపోయి యు. ఎన్. పి.లో చేరాడు. మహాత్మునిపట్ల తీవ్రాభిమానం కలవాడు.

డా॥ ఎం. సి. ఎం. కలీల్‌కు ఆరోగ్య సాంఘిక సేవాశాఖలివ్వబడ్డాయి. సిలోన్ యూనివర్సిటీ సర్జరీ ప్రొఫెసర్ ఈతడు. అంతేకాక పార్లమెంటు ఎగువసభ సెనేటు సభ్యుడుకూడా.

మాంటేగ్ జయవిక్రమేకు జాతీయ సర్వీసులు, రవాణా, విద్యుత్తు,వర్కు శాఖలిచ్చారు. కొత్తేలావాలా మంత్రివర్గంలో యీయన పనిచేశాడు.

హోం వ్యవహారాలు, గ్రామాభివృద్ధిశాఖల మంత్రి డా॥ ఎం. సి. ఎం. కలీల్ ఒక ప్రయివేటు డాక్టరు. ఈతడుకూడా కొత్తేలావాలా మంత్రివర్గంలో ఉన్నవాడే. ఎడ్మండ్ కూరే న్యాయశాఖ మంత్రి. ఆయనబారిస్టరే కాక సిలోన్ యూనివర్సిటీ న్యాయశాఖాచార్యుడు, సెనేట్ ప్రతిపక్ష నాయకుడు.

నేడు మంత్రివర్గ శాఖల పునర్వ్యవస్థీకరణలో పేర్కొనబడలేదు కాబట్టి సిడ్నీ డిశోయసా శాశ్వత కార్యదర్శిగా ఏర్పాటైన అంతరంగికభద్రతా శాఖ రద్దుకాగలదని తెలుస్తున్నది.

ప్రమాణ స్వీకారానంతరం వెంటనే మంత్రులు సమావేశమయ్యారు.

8 మంది మంత్రులుగల సేనానాయకే ప్రభుత్వమే యిప్పటికి సిలోన్‌ను పాలించినప్రభుత్వాలన్నింటికన్న చిన్నది. మునుపు యు. ఎన్. పి. ప్రభుత్వంలో 13 గురు మంత్రులుండేవారు. స్వర్గీయ బండారు నాయకే ఆ సంఖ్యను 15కు పెంచారు.

పార్లమెంటులో అదనపుబలంసంపాదించే అవశ్యకతనుబట్టి సేనానాయకే మరికొందరు మంత్రుల్ని తర్వాత వేసుకోవచ్చునని భావిస్తున్నారు.

ప్రస్తుతం పార్లమెంటులో యు. ఎన్. పి బలం 60, మరో అర్గురు నామినేట్ అవుతారు, పనిసాగడానికి అవసరమైన కేవలమెజార్టీకోసం ప్రయత్నాలు సాగుతున్నవి. మార్చి 30న మొట్టమొదటిసారి పార్లమెంటు సమావేశమై స్పీకర్‌ను ఎన్నుకుంటుంది. ఒకవేళ బలం చాలక సేనానాయకే ప్రభుత్వం ఓటింగ్‌లోనైనా ఓడిపోతే, దాని తరువాత మెజార్టీపార్టీగా ఉన్న శ్రీలంక ఫ్రీడంపార్టీ (46 సీట్లు) ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆహ్వానించబడవచ్చు.

సంఘ సంక్షేమ శాఖ చేయవలసిన పని

జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితుల దృష్ట్యా ఏమిటాఅని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీమతి మాసూమాబేగం వివరణ

హైద్రాబాదు, మార్చి 23

సంఘ సంక్షేమ మంత్రిణి శ్రీమతి మాసూమాబేగం నేడు రాష్ట్ర శాసనసభలో సంఘ సంక్షేమశాఖకు రు. 3,15,97,200 డిమాండ్లను గ్రాంటు చేయాలని ప్రతిపాదించారు.

సంఘ సంక్షేమశాఖ డైరెక్టర్ అధీనంలో ఆ శాఖ నిమ్నజాతులు,ట్రైబ్స్ విముక్తజాతులు యితర వెనుకబడిన తరగతుల అభివృద్ధికి పనిచేస్తూనే ఉన్నదన్నారు. పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులు యిటీవల ఏర్పడిన దృష్ట్యా యీ విషయమై సంఘ సంక్షేమశాఖ డైరెక్టర్ ఏమిచేయగలదా అనేప్రశ్నను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు రు. 48 లక్షల 90 వేలు, తెలంగాణకు రు. 5 లక్షల 16 వేల విలువయిన ప్రణాళిక పథకాల అమలుకు సంకల్పించ బడింది.

ఆర్థిక రంగంలో వెనుకబడిన తరగతులకు సహాయం చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం విస్మరించలేదన్నారు. 1960-61 సంవత్సరానికి 33 సంఘాలకు. 280 కళాకారులకు 46వేలవరకు సహాయం చేయాలని సంకల్పించబడింది. తెలంగాణలో నిమ్నజాతుల వారిలో అర్హులయినవారికి న్యాయ సహాయం చేయబడుతున్నది.

తప్పుడు విధానం క్రింద బాధపడుతున్న వారందరికీ సాంఘిక న్యాయాన్ని సాధించాలనేదే సంఘ సేవాశాఖ ప్రధానలక్ష్యమని ఆమె అన్నారు. ఆ చెడు క్రమేణా సమాజంనుండి అంతరిస్తున్నది. వచ్చే పది సంవత్సరాలలో అంటరానితనం పూర్తిగా నిర్మూలించబడగలదనీ. పౌరులంతా వర్గరహిత సమాజాన్ని సాధించుకోగలరనీ ఆశిస్తున్నామన్నారు.

డైరీ ఫారాలలో సంగీతం వలన పాల అధికోత్పత్తి?

ప్రభుత్వం యీవిషయమై సమాచారాన్ని సేకరిస్తున్నదని డా॥ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్

న్యూఢిల్లీ, మార్చి 23

వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్ రావు దేశ్‌ముఖ్ డయిరీ ఫారాలలో సంగీతంవలన పాల ఉత్పత్తి పెర్గుతుందనే వాదాన్ని గురించిన సమాచారాన్ని ప్రభుత్వము సేకరిస్తున్నదన్నారు.

బెనారస్ హిందూవిశ్వవిద్యాలయ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ డయిరీ ఫారాలలో సంగీతము వలన పాల ఉత్పత్తి పెరుగుతుందన్న విషయము ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని శ్రీ భట్టాచార్య ప్రశ్నించగా ఈవిషయమై దేశంలోనూ, విదేశాలలోనూ కూడా కొన్ని ప్రయోగాలు జరిగినవనీ, వాటి ఫలితంగా పాలుపితికే సమయములో కొన్నిరకాల సంగీతంవల్ల పాలఉత్పత్తి పెరుగుతుందనే విషయం ప్రచురించబడిందనీ మంత్రి అన్నారు. కాని ఆ సంగీతం పాలుపితికేవారిపై వేసే ప్రభావమే ఉత్పత్తి ఎక్కువ కావడానికి కారణమని కూడ తేలిందనీ అన్నారు. అయినా ఈ విషయమై ప్రభుత్వము యింకా ఎక్కువ సమాచారాన్ని సేకరిస్తున్నదని అన్నారు.

ఫిరోజ్‌ఖాన

నల్లకుంటలో నరసయ్య అనేవ్యక్తి అరెస్టు

పి. డబ్ల్యు. డి. సూపర్వయిజరు ఇంట చోరీ సందర్భంగా

హైద్రాబాద్, మార్చి 22

సిటిపోలీస్ కైంబ్రాంచి వారిసద్య శ్చర్యలఫలితంగా 19-3-60న నల్లకుంట లో ఒక యింటిలో నరసయ్య అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అతని స్వాధీ నములో బంగారపు కడ్డీలు రొక్కం మొత్తం రు. 10,000 విలువగల ఆస్తిని పట్టుకొన్నారు.

ఈ దొంగతనము చేయబడ్డ యిల్లు పి. డబ్ల్యు. డి. సూపర్వయిజర్ శ్రీలక్ష్మారెడ్డిది. ఇంట్లోవాళ్ళు మొత్తం అందరూకలిసి గండిపేటకు వనభోజన కార్యక్రమంపై వెళ్ళారు. ఇల్లు తాళము వేసివుంది. ఇంటివాళ్ళు గండి పేటనుంచి తిరిగివచ్చి యింట్లో ప్రవే శించగానే రు. 8,426 రొక్కమున్నూ 12 తులాలు బరువు గలిగిన బంగారపు కడ్డీలున్నూ పోయినట్టు గుర్తించారు. ఈ దొంగతనం మారుతాళంచెవితో జరుపబడింది

శ్రీ రామచంద్రారెడ్డి సిటి పోలీసు కైంబ్రాంచి డి. సి. పి; శ్రీ హను మంతనాయుడు ఎ. సి. పి, ఈ కేసును గురించి దర్యాప్తు చేస్తున్నారు. ఇన్స్ పెక్టర్ శ్రీ పుల్లారెడ్డి యీ కేసు తాలూకు భోగట్టాలు తెలిసి చోరీ జరి గిన 18 గంటలలోపుగానే నరసయ్యను అరెస్టు చేశారు. మొత్తం దొంగిలించ బడిన ఆస్తిఅంతా చెక్కుచెదరకుండా పోలీసువారు స్వాధీనపర్చు కొన్నారు

ఢిల్లీనుండి చౌ ఖాట్మాండు వెళ్తాడా?

ఖాట్మాండు, మార్చి 23

న్యూఢిల్లీకిఏప్రిల్ 19వ తేదీనవచ్చి25 వరకూఉండి భారతప్రధానితో చర్చలు ముగించుకున్న తర్వాత చైనాప్రధాని చౌఎన్‌లై నేపాల్ పర్యటనకై ఖాట్మాండు రాగలరని భావించబడు తున్నది.

నిన్న పెకింగ్ విమానాశ్రయంలో నేపాల్ ప్రధానికి వీడ్కోలిస్తూ చౌఎన్ లై త్వరలోనే మళ్ళీ మిమ్మల్ని కలువ గలవని ప్రస్తావించి ఉన్నారు.

ఆహారం అంటేనే భయమా మీకు?

హ్యాలెట్స్ ఎలిక్సిర్

భోజనం తరువాత కల్గే అన్ని రకాల జఠరాయాసాలకు చిర మైన నివారణ కల్గించును.

పి. జె. హ్యాలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

86/A వడ్డుసినప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు-3

CJH-834

రేడియో కార్యక్రమం

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

మార్చి 25 శుక్రవారం

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 టి ఎస్. చంద్రశేఖరన్: వేణువు, 7-40 గాంధీ చర్చ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 కమలాబాయి పోత్‌దార్: భయాల్: జౌన్‌పురి, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1-00 స్త్రీల కార్యక్రమము (హిందీ). 1-30 సునందా పర్ధాన్: భజన్, 1-50 తె-వా, 2-00 జైనుల్ అబేదిన్: ఘజల్, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సంగీత (ఉర్దూ), 6-45 ప్రసార్ గీత్, 7-00 తె-వా, 7-15 గాంధీచర్చ, 7 30 మదరాసు వలె, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 టి.ఎస్. చంద్రశేఖరన్ వేణువు, 9-45జైనుల్ అబేదిన్:ఘజల్ కమలాబాయి పోత్‌దార్: భయాల్ మరువిహాగ్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

42.08 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 పర్వతనేని వీరయ్య చౌదరి, 1-3 హైద్రాబాద్ ఎ వలె, 2-00 పర్వతనేని వీరయ్య చౌదరి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15గ్రామస్థుల కార్యక్రమము, గ్రామ లక్ష్మి స్త్రీల కార్యక్రమము, స్తోత్రావళి, పదండి చూద్దాం-గ్రామసీమ, ఊరి బావి ముచ్చటలు, రంగుల రాట్నం-పిల్లలకు, మావూరు చూద్దామా? ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం అభ్యుదయ గేయము, విశేషాలేమిటి? చేయంగల విన్నపములు, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 టి.ఎస్. చంద్రశేఖరన్: వేణువు, 9-30 "నాటక సప్తాహం" బాల నాగమ్మ నాటిక రచన: ఎమ్. రామలింగేశ్వర రావు, నిర్వహణ: ఆంధ్ర విజ్ఞాన లలిత కళాపరిషత్- గుంటూరు, 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు 6-35 వాద్యసంగీతం, 6-40 భక్తిరంజని (హైద్రాబాద్ నుండిరిలే) 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె, 7-40గాంధీచర్చ (హైదరాబాదు నుండి రిలే), 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం ఏమిటి సమాచారం? పాటలు, పద్యములు, 1-00 బెహతా రాజారావు: వీణ, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మదాసు వలె, 9-00 ఆం-వా, 9-15 ఎ.ఐ.ఆర్ వాద్యబృందం, 9-30 హైదరాబాద్ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మార్చి 15 వ తేదీ ప్రాముఖ్యం

హనుమకొండలో గవర్నర్ సచార్ ప్రసంగం

హైద్రాబాద్, మార్చి 23

రాష్ట్రగవర్నరుశ్రీభీమసేన్‌సచార్, మార్చి 13 నుండి 16 వరకు వరంగల్లు జిల్లాలో పర్యటించారు. మార్చి 15 వ తేదీన హనుమకొండ పబ్లిక్ గార్డెన్సులో ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, ప్రపంచంలోని పది అగ్రదేశాలు జెనీవా సమావేశములో అంతర్జాతీయ సమస్యలు, మారణాయుధాల తయారీ నిలుపుదల ప్రపంచశాంతి నెలకొల్పటం గురించి చర్చించటానికి మార్చి 15 వ తేదీనాడే హాజరయ్యారని, అందుచేత యీ తేదీకి ప్రాముఖ్యము వచ్చిందని అన్నారు. గొప్పవారు కావాలన్న కోరిక బాగానే వుంది. కాని ఆ కోరిక ఇతరుల పతనానికి కారణం అవకూడదని కూడ గవర్నరు ఉద్ఘాటించారు. జెనీవాలో జరుగుతున్న ప్రయత్నాలు అందరి ఆమోదాన్ని కూడుకునివున్నవనీ, వాటి విజయానికి మనమంతా భగవంతుని ప్రార్థించాలనీ ఆయన అన్నారు.

భ్రాతృత్వము, ప్రేమ, పరస్పర మైత్రి భావాలు అలవడేలా ప్రజల తత్వాన్ని మార్చుకు తేవాలని. మానవులు నైతిక విలువలను త్యజిస్తున్నారనీ, ప్రపంచశాంతి, నైతిక విలువలు నెలకొల్పటంలో భారతదేశం ముఖ్య పాత్ర వహించాలనీ గవర్నరు అన్నారు. గాంధీ మహాత్ముని సృష్టించిన భారతావని, యీ దేశ ఆదర్శాలు, బోధనలతో ప్రపంచానికే వెలుగు చూపవచ్చుననీ అన్నారు.

స్వరాజ్యం సముపార్జించుకున్నాక భారతదేశం స్వీయాభివృద్ధి పొందటానికి ప్రయత్నిస్తూనే ప్రపంచ శాంతి నెదుర్కొంటున్న అగ్ని జ్వాలలను ఆర్పేందుకు "ఫైర్ ఇంజన్"లా పని చేయాలని కూడా శ్రీ సచార్ ఉద్బోధించారు.

తరువాత వరకాల పంచాయతీ సమితి సభ్యుల నుద్దేశించి మాట్లాడుతూ, దేశ లక్ష్యాన్ని సాధించటానికి ఉత్సాహపూరితంగా పనిచేస్తూ నిజాయతీతో తమ పనులకు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. పల్లెలో ప్రజలను పంచాయతీ సమితి అధ్యక్షులు తమ పిల్లలుగా ఎంచి, సమితి గ్రామాలలో ఎక్కడానిరుద్యోగమూ, చెడు లేకుండా చూచుకోవాలనీ అన్నారు.

గవర్నరు వరంగల్లు కోటను కూడ సందర్శించారు.

శ్రీమతి అఖాబి షబ్బీర్‌తో కలిసి శ్రీమతి లలితా సచార్ మహిళా మండలి సందర్శించారు.

సంగారెడ్డిలో పోలీసు క్వార్టర్స్‌కుహోంమంత్రి ప్రారంభోత్సవం

సంగారెడ్డి, మార్చి 22

హోంమంత్రి శ్రీ ఎం. నరసింగరావు నేడిక్కడ రు. 2.5 లక్షల వ్యయంతో నిర్మించబడిన పోలీసు క్వార్టర్సు ఆవిష్కరించటానికి సంగారెడ్డి వచ్చారు

"పోలీసుశాఖ శాంతిభద్రతలుకాపాడటానికీ పౌరుల మాన ప్రాణాలు కాపాడటానికీ వున్నరక్షణ దళం"అని ఆయన నిర్వచించారు.

అధికార అనధికార ప్రముఖులు సమావేశమైన పెద్ద సభలో సంగారెడ్డిలో నిన్న జిల్లా సాయుధ రిజర్వుపోలీసుల లైన్‌కు ఆయన ప్రారంభోత్సవం జరిపారు. ప్రభుత్వం వివిధ మండలాల్లో పోలీసు సిబ్బందికివసతిగృహ నిర్మాణానికి పూనుకొన్నదనీ అందులో ఇది ఒకటి అని ఆయన పేర్కొన్నారు.

హోంమంత్రితో శ్రీ జి రంగస్వామి అయ్యంగారు (డి. ఐ. జి) కూడా యీ సందర్భంలో యిక్కడికి వచ్చారు. శ్రీ కె. వి. వి. సుబ్రహ్మణ్యం (మెదక్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు) వీరికి స్వాగతం యిచ్చారు.

శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుచూ ప్రప్రథమంగా చరిత్రలో యీ జిల్లాలో యిదే మొదటిసారిగా పోలీసులకు క్వార్టర్సు నిర్మించటం జరిగింది అన్నారు. ఈ క్వార్టర్సులో 1 ఇన్స్పెక్టర్‌కూ, 1 సబ్ ఇన్స్పెక్టరుకూ, 2 హెడ్ కానిస్టేబిల్సుకూ, 36 కానిస్టేబిల్సుకూ నివసించటానికి జాగావుంది. ముందు ముందు 260 మంది కానిస్టేబిల్స్‌కు వసతి సౌకర్యాలు కల్పించబడుతుందన్నారు.

తదనంతరం అల్పాహార విందు జరిగింది. రాత్రి మంత్రికి తదితర అధికారులకూడిన్నర్ పార్టీ యివ్వబడింది. ఉర్దూ కవిసమ్మేళనంతో సమావేశం ముగిసింది.

శ్రీ కొండా లక్ష్మణ్‌కు బొంబాయి ఆంధ్రుల సన్మానం

బొంబాయి, మార్చి 23

ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌కు యీ నెల 20 న బొంబాయిలోని తెలుగు ప్రజలు ఘనస్వాగతమిచ్చారు. ఆయనకు స్థానిక పద్మశాలి సమాజ సుధారక మండలి తరఫున, జరిగిన యీ స్వాగత సందర్భంగా సెంచరీ బిల్డింగ్స్ కాంపౌండు నుండి, వర్లీలోని సాసే గురూజి మైదానమునకుఊరేగించారు.

శ్రీ కొండా లక్ష్మణ్ ప్రసంగిస్తూ భాషారాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించినది తెలుగువారే కావున మహారాష్ట్రాభివృద్ధికి బొంబాయి తెలుగువారంతా సహకరించాలనీ తాను మహారాష్ట్ర అవతరణనాడు బొంబాయిలో ఉండాలని అనుకొంటున్నాననీ అన్నాడు. పద్మశాలి సమాజాభివృద్ధి జరగాలనీ పద్మశాలీలు డాక్టర్లు, ఇంజనీర్లు, మంత్రులు కావాలనీ తన ఆశయమైనట్లాయన చెప్పారు. హైద్రాబాదులో పద్మశాలి భవన నిర్మాణానికాయన విరాళాలు అర్థించారు.

శ్రీ గుంటక నర్సయ్య, శ్రీ కొండా లక్ష్మణ్ పరిచయము చేశారు. వారు యివ్విధముగా చెప్పినారు.

ఈ సభకు బొంబాయి అసెంబ్లీ స్పీకరుగారు, శ్రీ ఎస్. ఎల్. శీలము అధ్యక్షత వహించి, శ్రీ కొండా లక్ష్మణ్‌ను హైద్రాబాదు స్వాతంత్ర్య ఉద్యమమునకు చేసిన సేవను గురించి చెప్పినారు. బొంబాయి ప్రాంత కాంగ్రెసుపార్టీ అధ్యక్షుడు శ్రీ భాను శంకర్ యాజ్ఞిక్, బొంబాయి ఉపముఖ్యమంత్రి శ్రీ దేవుసింగుచౌవాను యింకా యితరులు గూడ మాట్లాడినారు.

శ్రీ కొండా లక్ష్మణ్‌కు, శ్రీచిలుక మారి గంగారాము ఒక మెమొరాండమును సమర్పించినారు. (ప్ర.వి)

కర్నూలులో విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు

కర్నూలు, మార్చి 23

కర్నూలు పట్టణంలో 1954 లో యం జి ప్రదర్సు నిర్మించిన మోటారు కర్మాగార ఆవరణలో నూతనంగా "బెంజి" మోటారు యంత్రాలను మరమ్మతు చేసే భవనాలను విద్యా, రవాణా శాఖామంత్రి శ్రీ యన్. టి.పి. పట్టాభి రామారావు యీ నెల 20 న ప్రారంభించారు.

ఈ సందర్భంలో మంత్రికి స్వాగత పత్రము సమర్పించారు. మంత్రి సమాధానమిస్తూ కర్నూలులో రాజధాని వున్నప్పుడు మాచాని గంగన్న సోదరులు ఈ మోటారు పరికరాల యంత్ర కర్మాగారాన్ని ధైర్యంతో ప్రారంభించి, ప్రస్తుతము అభివృద్ధికి తెస్తున్నందులకు ఆనందము కలిగిందన్నారు.

తర్వాత కళిరెడ్డి వెంకటరెడ్డి స్త్రీల కళాశాలను దర్శించారు. (మా. వి.)

ఫార్మోజా ఉపాధ్యక్షత

తైపే, మార్చి 23

ఫార్మోజా ప్రధానమంత్రి చెంగ్ చుంగ్‌ను రెండో పర్యాయం ఉపాధ్యక్షుడుగా ఎన్నుకోడం జరిగింది. ఈపదవిలో ఆతడు ఆరేళ్ళపాటు ఉంటాడు.

దేశములో పారిశ్రామిక వాడలు: పైచిత్రం ఢిల్లీకి సమీపాన యేర్పాటుచేసిన ఓఖ్లా పారిశ్రామికవాడ.
దిగువ కుడివైపు చిత్రం: ఒక రేడియో ఫ్యాక్టరీలో కూర్పు విభాగంలో పనిచేస్తున్న ఆడపనివారు,
దిగువ ఎడమవైపు చిత్రం: పారిశ్రామిక వాడలో ఒక కార్ఖానాలో "రేతు"పై పనిచేస్తున్న ఒక మెకానిక్.

శ్రీ దేశ్‌ముఖ్ ప్రతిపాదనకు శ్రీజయప్రకాశ్ మద్దతు

నాగపూర్, మార్చి 23

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ ఉన్నతాధికారాలలో ఉన్న వ్యక్తులపై వచ్చే అవినీతి నేరాల విచారణకు ట్రిబ్యునల్ నియామకం అవసరమన్న శ్రీ డి. సి. దేశముఖ్ ప్రతిపాదనల బలపరిచారు. శ్రీ దేశముఖ్ సూచన చాల ఉత్తమమైనదని శ్రీ జయప్రకాశ్ భావించారు.

ట్రిబ్యునల్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ ప్రధాని నెహ్రూ కావిస్తున్న ప్రకటనలలోని అంశాలు అంతగా సంతృప్తికరమైనవిగాలేవని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

శాసన సభ్యులు శ్రీ పి వెంకట సుబ్బయ్య రచించిన "కాలచక్రం" నాటకం ఆంధ్ర అమెచూర్ ఆర్టిస్టు అసోసియేషన్ (కోడూరు) వారిచే ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతన ఈ నెల 25వ తేదీనరాత్రి 9-30 గం॥ లకు రాంకోఠి సరోజినీ దేవిహాలులో ప్రదర్శించ బడుతుంది. అస్పృశ్యతా నివారణ కొరకు ఉద్దేశింపబడిన యీ నాటకం గూడూరు, తిరుపతి నాటకకళా పరిషత్‌లలో ప్రథమ బహుమతి నందుకున్నది.

కార్మికుల అభివృద్ధికై అన్ని చర్యలూ గైకొంటున్నాం!

అసెంబ్లీలో కార్మిక మంత్రి ప్రసంగం

హైద్రాబాద్, మార్చి 22

కార్మికుల స్థితిగతులను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం చర్యలన్నీ గైకొంటున్నదని నిన్న రాష్ట్ర శాసన సభలో కార్మిక- అగ్ని నిర్వాపక సర్వీసులకూ చెందిన 25.04 లక్షల డిమాండ్లపై జరిగిన చర్చకు జవాబిస్తూ కార్మికమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రకటించారు.

మంత్రి ప్రసంగానంతరం డిమాండ్లు ఆమోదింప బడ్డాయి. కోత తీర్మానాలన్నీ నోటి వోటుతో త్రోసివేయబడ్డాయి. శ్రీ ఎస్. వేమయ్య తెచ్చిన రెండు కోత తీర్మానాలకు ఓటింగ్ గైకొనాలని ప్రతిపక్షం కోరగా రెండింటికి అనుకూలముగా 25 ఓట్లు ప్రతికూలముగా 8 ఓట్లు వచ్చి అవి వీగిపోయాయి.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ ప్రస్తుత జీవనవ్యయ భారం దృష్ట్యా వేతనాలలో మార్పులు తేవడానికి ఉద్దేశించి వివిధ పరిశ్రమలకుగాను ప్రభుత్వం 9 వేజ్ కమిటీల్ని నియమించిందన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య ప్రాతినిధ్య కల్పనలో ఐ. ఎన్. టి. యు. సి. కి ప్రాధాన్యమిచ్చి ఎ-పి.టి.యు.సి. ని నిర్లక్ష్యపరుస్తున్నారన్నారు. దానికి జవాబిస్తూ మంత్రి రాష్ట్ర స్థాయిని కార్మిక సలహా సంఘాల్లో అన్ని ట్రేడ్ యూనియన్లకు ప్రాతినిధ్యం ఇస్తున్నామనీ ప్రస్తుత కమిటీల్లో మరి కొంత మందిని వేసుకోడానికి ప్రయత్నిస్తామనీ హామీ యిచ్చారు.

ప్రస్తుత ఫ్యాక్టరీలు యితర పరిశ్రమల్లో ప్రమాదాల సంఖ్య తగ్గిందన్నారు. పరిశ్రమల నిర్వహణలో కార్మికులు యాజమాన్యాన్ని పంచుకొనే విషయం అమలు పరిచేందుకు ఆలోచిస్తున్నామన్నారు.

ఎంప్లాయి మెంటు ఎక్స్‌ఛేంజీలు సంతృప్తికరంగా పనిచేస్తున్నాయని మంత్రి చెప్పారు. కార్మికుల పిల్లలకు విద్యాసౌకర్యాలు రిక్రియేషన్ కేంద్రాలూ ఏర్పాటు చేస్తున్నట్లాయన చెప్పారు.

మహిళా సంక్షేమ పథకాలు

నిన్న రాష్ట్ర శాసనసభలో మహిళా సంక్షేమపు పద్దు క్రింద సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ మూసుమాలెగం ప్రతిపాదించిన డిమాండ్లు ఆమోదింపబడ్డాయి. 1960-61 లో రు. 6 870 లక్షల వ్యయంతో 12 మహిళా సంక్షేమ పథకాలు అమలు పరచబడుతాయని ఆమె చెప్పారు. వీటిలో 8 పథకాలు తెలంగాణాకు చెందినవనీ, తెలంగాణలో నాల్గు వృత్తి విద్యా కేంద్రాలు తెరువ బడుతాయనీ కూడా ఆమె చెప్పారు.

కోత తీర్మానాలేమి ప్రతిపాదింపబడలేదు.

చాదర్‌ఘాట్ ఆర్యసమాజ

ప్రథమ వార్షికోత్సవము ఆర్యసమాజ స్థాపన దినోత్సవములు యీ నెల 27, 28 తేదీల్లో జరుపబడుతాయి. శ్రీబుద్ధదేవుగారు విద్యాలంకార్, శ్రీ ఆచార్య వైద్యనాథ్‌శాస్త్రి, శ్రీవిఠల్ ప్రసాద్ వైద్య, శ్రీ నర్‌దేవుగారు స్నేహి పాల్గొంటున్నారు.

విద్యావిధానంలో సాంకేతిక విద్యకు ప్రాధాన్యం

కృష్ణదేవరాయ పాలిటెక్నిక్‌లో మంత్రి శ్రీరామచంద్రారెడ్డి ప్రసంగం

మహబూబ్‌నగర్, మార్చి 22

కార్మిక వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నిన్న వనపర్తిలోగల కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కాలేజి విద్యార్థుల సమావేశంలో ఉపన్యసిస్తూ ప్రభుత్వ విద్యా విధానంలో సాంకేతిక విద్యకు విస్తృత అవకాశం సాధించబడిందని చెప్పారు.

విద్యార్థులను హెచ్చరించుతూ విద్యార్థులందరూ ఉన్నతాశయాలను కలిగిఉండాలన్నారు. వారు శిక్షణపొందిన కాలేజీకి కూడా వారివల్ల పేరు రావాలన్నారు.

శ్రీహఫీజుల్లా, ప్రిన్సిపాల్ మంత్రికి స్వాగతమిచ్చారు. విద్యార్థుల కార్యదర్శి శ్రీ ఎం వెంకటరమణ సాంవత్సరిక నివేదిక చదివారు.

ఇంగ్లీషు లెక్చరర్ శ్రీ వైద్యనాథన్ వందనసమర్పణ చేశారు. తదనంతరం మంత్రి విద్యార్థులకు బహుమతిప్రదానంచేసి సాంస్కృతిక ప్రదర్శనాలను తిలకించారు.

20 వ దిగ్విజయ వారం!

పద్మశ్రీ వారి

శ్రీవేంకటేశ్వరమహాత్మ్యం (బాలాజీ)

డైరెక్షన్: పి. పుల్లయ్య బి.ఎ.

సాగర్ - హైద్రాబాదు.

ఆటల సమయాలు, 6-00 మరియు 9-45.

(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి

కుటుంబాలకు అత్యుత్తమ సందేశాన్నిచ్చు అసమానకళావస్తువు.

శ్రీ సారథి స్టూడియోస్ వారి

కులదైవం

తారాగణం: అంజలీదేవి, గుమ్మడి, జగ్గయ్య, కృష్ణకుమారి, గిరిజ, చలం, రేలంగి.

దీపక్ మహల్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాదు.

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ - వరంగల్.

పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాదు.

(Trnpix) —నవయుగ రిలీజ్.

విజయవంతమైన 2 వ వారము

రౌతు పిక్చర్స్ వారి

నిత్యకళ్యాణం పచ్చతోరణం

(తెలుగు)

తా॥ కృష్ణకుమారి, చలం, గుమ్మడి, సి. ఎస్. ఆర్. రమణారెడ్డి, సూర్యకాంతం, సంధ్య, రాజేశ్వరి మొ॥

రాజేశ్వర్ - సికింద్రాబాదు.

ఆటలు: 6-00, 9-30 గం॥

25-3-60 నుండి: మార్కండేయ- వరంగల్.

తరువాత మార్పు: సాగర్ - హైద్రాబాదు.

(Nima) —ఉదయశ్రీ రిలీజ్.

14 వ సంయుక్త వారము

బి. ఆర్. ఛోప్రా వారి

మహత్తర సాంఘిక చిత్రము.

ధూల్ కా ఫూల్

తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, నందా, మన్‌మోహన్‌కృష్ణ, లీలాచిట్నీస్, దేశిఇరాని & సుశీల్‌కుమార్.

దర్శకత్వం: యాష్ ఛోప్రా సంగీతం: యస్. దత్తా.

దిల్‌షాద్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

ఆటలు: 6-15, మరియు 9-30 గం॥

6 వ వారము: సాదియా - ఔరంగాబాదు. 2వవారం: దీపక్ - లాతూర్

మూవీస్ లిమిటెడ్ విడుదల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపుపనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్ల ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-0 గంటల వరకు హైద్రాబాదు ప్రధానకార్యస్థానంగాగల మెదకుసర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికారప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ నెం.	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	అగ్రిమెంటు బాండ్ వ్రాయు సమయంలో చెల్లించవలసిన సెక్యూరిటి ధరావత్తు	పనిపూర్తి చేయవలసిన కాలపరిమితి	టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది
1.	మహబూబునగర్ జిల్లాలో నాగర్ కర్నూలు- కొల్లాపూరు రోడ్డుపై మైలు % నుండి 25/3 ఫ- 920' వరకు మెటలింగు పనులుచేయుట.	పూర్తి కంట్రాక్టు	రూ. 7500-00	రూ. 7500-00	12 నెలలు	రూ. 18-36	8-4-1960	25-3-60 నుండి 5-4-60
2.	మహబూబునగర్ జిల్లాలో బిజినపల్లి భూత్‌పూరు రోడ్డుపై మధ్య తరహా వంతెనల నిర్మాణము.	,,	రూ. 3945-00	రూ. 3945-00	12 నెలలు	రూ. 22-44	8-4-1960	25-3-60 నుండి 5-4-60

ప్లానులు స్పెసిఫికేషన్‌లతో సహా టెండరుపత్రములు దిగువసంతకముచేసిన అధికారి కార్యాలయము నుండి అమ్మకము పన్నుతో సహా రొక్కంగాచెల్లించి వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏరోజునైనా ఉదయం 10-0 గంటలనుండి సాయంత్రము 5-0 గంటల వరకు పొందవచ్చును.

Sd మహమ్మదు ఉస్మాన్

సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి.
మెదకుసర్కిల్ హెడ్‌క్వార్టర్స్, హైద్రాబాదు.

కెమెరా రు. 5/- లు మాత్రమే



10 సం॥ గ్యారంటీతో వైన్ విధానముగల ఆకర్షణీయమైన ఫోల్డింగ్ ఇంగ్లీషు కెమెరా రు. 5/- లకు పొందగలరు.

పోస్టేజి రు. 1-5 న. పై. అదనము.

గమనిక:- మా కాశ్మీర్ సెంటు ప్రచారము కొరకు ఈ స్కీము యొక్క ఉద్దేశము మీకు నచ్చినచో మీడల, సొమ్ము గ్యారంటీగా వాపసుచేయబడును.

Indian Chamber of Science
Photo Goods Dealers
(G. P. H.)
Jullander- 3.

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్పసూర్యనారాయణ
కర్రంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్- హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, మార్చి 23
(పల్లా ఒక్కంటికి 120 తేలు)

దొడ్డు బియ్యం	61-8-0	63-0-0
నెంబరు 1	63-8-0	67-0-0
సాంబ పా॥	72-0-0	73-0-0
కొత్త ఎంబర్లు	66-0-0	74-0-0
నూకలు	35-0-0	45-0-0
వరంగల్ సాం. పా॥	83-0-0	89-0-0
కందులుపెద్దవి కొ॥	53-0-0	56-0-0
కందులుచిన్నవి కొ॥	45-0-0	49-0-0
మినుములు	51-0-0	54-8-0
పెసలు	44-8-0	45-8-0
శెనగలు	53-0-0	55-0-0
పెసళ్ళు కొ॥	49-0-0	57-0-0
తెల్లజొన్నలు	45-0-0	46-8-0
పచ్చజొన్నలు	40-0-0	43-0-0
మిరపకాయలు	180-0-0	260-0-0
నువ్వు	98-0-0	102-0-0
ఉల్లిగడ్డ కొ॥	10-0-0	15-0-0
చింతపండు కొ॥	67-0-0	100-0-0
కర్రపులుపలు	87-0-0	87-4-0
తెల్లనువ్వులు	95-0-0	110-0-0

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 23

ప్రారంభము	22 . 29
ముగింపు	22 . 28

సజ్జలు	41-0-0	44-0-0
పెద్ద కందిపప్పు	77-0-0	79-0-0
చిన్న కందిపప్పు	64-0-0	67-0-0
పెసరపప్పు	54-8-0	55-0-0
పెసరపప్పు	68-0-0	70-0-0
మినుప పప్పు	71-0-0	72-0-0
ఆముదాలు	68-0-0	69-0-0
లంకపిండి	47-0-0	48-0-0
ఇలాచికాయ చి॥	70-0-0	78-0-0
యెర్రి నువ్వులు	98-0-0	102-0-0
యెర్రి బొబ్బర్లు	49-0-0	95-0-0

(12 తేర్ల మణుగు)

అల్లం	7-0-0	7-8-0
యెల్లిగడ్డ	5-0-0	7-8-0
పల్లుకూనె	18-15-0	
ఆలుగడ్డ	3-0-0	4-0-0

ఈ ప్రకారం ఈ రోజు అయినధరలు వాయించినాము గిట్టిన సరకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

రేపే సా॥ 2-30 లకు బ్రహ్మాండమైన విడుదల.

ఒక తన దురదృష్టవశముతో పోరాడిన గాథ.

పుష్పా పిక్చర్స్ వారి

* పహిలీరాత్ *

శ్రీ॥ సోహరాబ్ మోడి, నిమ్మి, నంద, లలితాపావర్, రెహమాన్, సుధేశ్ కుమార్, జీవన్, శీలా కాశ్మీరి, జానీవాకర్.

దర్శకత్వం: ఎల్. సంతోషి. సంగీతం: రవి. పాటలు: మజ్రూహ్.

ఒకే సారి

ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్

(Trupix) త్రోతీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

రేపటినుండి బ్రహ్మాండమైన విడుదల.

కైరోలో జరిగిన ఆఫ్రో-ఆసియన్ ఫిల్ము ఉత్సవములలో బహుమతిపొందిన చిత్రము.

బ్రిటిష్ వారిని ఎదిరించి చిరునవ్వులతో ఉరికంబమున నెక్కిన వీర ఆంధ్ర యోధుని గాథ.

పద్మినీ పిక్చర్స్ వారి

వీరపాండ్య కట్ట బ్రహ్మణ

(గేవాకలర్ లో) (తెలుగు)

నటీనటులు: శివాజీగణేశన్, జెమినిగణేశన్, యస్. వరలక్ష్మి, పద్మిని, రాగిణి మొ॥
నిర్మాత అండ్ దర్శకత్వం: బి. ఆర్. పంతులు.

సుభాష్ - ముషీరాబాదు.

ఆటలు:- 2-30, 6-00, 9-30 గం॥

(Trupi) శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

నేడే 12-30 గం॥ ప్యాలెస్‌లో గొప్ప విడుదల.

బొంబాయి, ఢిల్లీ, కలకత్తా నగరముల పత్రికలు ఇలా పొగడుచున్నవి:

"మీనాకుమారి నటన చిత్రమునకు మణిపూసవంటిది" —సినీఅడ్వాన్సు
"మీనాకుమారి అత్యుత్తమముగ నటించినది" —ఫ్లిట్
"మీనాకుమారి యొక్క అద్భుతనటన ఈ చిత్రవిజయమునకు తోడ్పడినది. —సండే స్టాండర్డు
"మీనాకుమారికి ఈ చిత్రము వ్యక్తిగతంగా చాలా విజయమును సాధించినది" —భారత జ్యోతి
"అత్యద్భుతముగా నటించిన నటీనటులందరికి మధు ఆదర్శనీయమైనది" —ఫిలింఫేర్.
"మీనాకుమారి దురదృష్టవంతురాలి పాత్రపోషణను బాగుగసాధించినది." —టైమ్స్ ఆఫ్ ఇండియా.
"మీనాకుమారి అసామాన్య నటనా చాతుర్యమును ఇందులో మరల ఋజువుపరచుకొనినది" —స్క్రీన్

మాయా ఆర్టు పిక్చర్స్ వారి: మధు

శ్రీ॥ మీనా కుమారి, కరన్ దివాన్, కుంకుం, కృష్ణకాంత్, ప్రతిమాదేవి.

దర్శకత్వం: జ్ఞాన్ ముఖర్జీ అండ్ బెనర్జీ. సంగీతం: రోషన్.

ఒకే పర్యాయము:

ప్యాలెస్ హైదరాబాదు. రోజు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
అజంతా సికింద్రాబాదు. రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Trupix —హిందూస్థాన్ పిక్చర్స్ రిలీజ్

Edited Printed and Published by N Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the GolKonda Printing Press Hyderabad (A.P)

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

ఉభయ నగరాలలో గృహవసతి

సౌకర్యాలు ఆధునిక స్థాయికంటె చాల హీనముగా ఉన్నవని మంత్రి శ్రీ ఎ. సి.

హైద్రాబాద్, మార్చి 23

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీ స్వర్ణవేమయ్య ప్రశ్నకు జవాబిస్తూ నాన్ గజిటెడ్ మరియు గజిటెడ్ ఉద్యోగుల విషయమై కాన్ఫిడెన్షియల్ రికార్డులన్ని నిర్వహించే పద్ధతిని వదులుకోవాలనే ప్రతిపాదన ప్రభుత్వం ముందులేదన్నారు.

బీదలకు న్యాయ సహాయం

ఆర్థిక, న్యాయశాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ న్యూఢిల్లీలో జరిగిన న్యాయ మంత్రుల సమావేశంలో బీదలకు న్యాయ సహాయం చేసే విషయమై నిర్ణయాలు గైకొనబడలేదన్నారు. దానికి కారణం హైకోర్టు న్యాయమూర్తుల అభిప్రాయాలు అప్పటికి చేరకపోవడమేనన్నారు 2.5.59 తేదీగల ప్రభుత్వ ఉత్తర్వు జిల్లా కలక్టరు ఉత్తర్వులై అర్హులైన బీదప్రజలందరికీ న్యాయ సహాయం చేయడానికి ఏర్పాటు జరిగింది.

కొత్త వేతనాల స్కేల్సు

మంత్రి శ్రీ పసల గోపాలరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ పే కమిటీ నివేదిక ప్రకారం కొత్త వేతనాల స్కేల్సు అన్ని శాఖలలోనూ అమలు జరిగినవనీ, అయితే పని యింకా పూర్తికాలేదనీ అన్నారు. 1960 జూన్ మాసాంతానికి ఈ పని పూర్తికాగలదని ఆశించబడుతున్నది.

పోలీసు సిబ్బందికి యిండ్లు

హోంమంత్రి శ్రీ మందుముర్సింగరావు శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ 1959-60 సంవత్సరపు బడ్జెట్ అంచనాలలో పోలీసుశాఖ సిబ్బందికి గృహవసతి కల్పనకు రు. 27 లక్షల 10 వేలు కేటాయించబడినవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యిట్టి వలగా అదనపు మొత్తాన్ని కేటాయించలేదు. అయితే 1959-60 సంవత్సరంలో భారత ప్రభుత్వం యిచ్చినరు. 55 ఋణ సహాయం ఉంది.

హైద్రాబాద్ లో రు. 32.45 లక్షల ఖర్చుతో 296 పోలీసులకు క్వార్టర్సు నిర్మించాలని సంకల్పించబడుతున్నది.

ఉభయ నగరాలలో పౌర సౌకర్యాలు

మునిసిపల్ పరిపాలనా మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ నాగిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ భారత ఎకనమిక్స్ ఇన్‌స్టిట్యూట్ వారు జరిపిన సర్వేను బట్టి హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలలో గృహవసతి సౌకర్యాలు చాల అసంతృప్తికరంగా ఉన్నవనీ, అవి ఆధునిక స్థాయికంటె చాల తక్కువగా ఉన్నవనీ అన్నారు. ప్రభుత్వం గృహనిర్మాణాలకు, పౌర సౌకర్యాల అభివృద్ధికి తగు ఆర్థిక సహాయం యిస్తున్నది.

రాజమండ్రి పేపర్ మిల్స్

మంత్రి శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ మిల్స్ కార్మికులకు 1957-58 మరియు 1958-59 సంవత్సరాలకు ప్రభుత్వం బోనసును చెల్లించినదన్నారు. 1958-57 లో మాత్రం మిల్స్‌కు తగినంత లాభాలు రానందున బోనసు చెల్లించబడలేదని మంత్రి అన్నారు.

హనుమంతరావు కమిటీ నివేదిక

వ్యవసాయ, కార్మిక శాఖలమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శ్రీ మందపాటి నాగిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ శాఖ, పబ్లిక్ వర్క్సు శాఖ వర్కుపాపు, హైద్రాబాద్ వాటర్ వర్క్సు శాఖల మినహా పర్యవేక్షక సిబ్బందికి హనుమంతరావు కమిటీ సిఫార్సుల ప్రకారం వేతనాల స్కేల్సు పునఃపరిశీలన, వర్గీకరణ, డి. ఏ. స్కేల్సు పునః పరిశీలన, నగర భత్యం, వెయిటేజి మున్నగు వాటి విషయమై సాంకేతిక సిబ్బందికి వీలుగా ప్రభుత్వం కొన్ని నిర్ణయాలను గైకొన్నదన్నారు.

ధరల పెరుగుదల

శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ వస్తువుల ధరలు పెరిగిపోవడం వలన పారిశ్రామిక కార్మికుల కొనుగోలు శక్తి తగ్గిపోతున్నట్లు ప్రభుత్వానికి తెలుసనన్నారు. అందువలన కార్మికులకు జీతాలు హెచ్చించి, తిండిగింజల్ని తక్కువధరలకు సరఫరాచేసి, వారికి వైద్య, విద్యా వినోద సౌకర్యాల్ని కల్గించడంద్వారా వారి జీవన వ్యయ ప్రమాణాన్ని హెచ్చించాలని ప్రభుత్వం సంకల్పించినదన్నారు.

వివిధ సభలూ సంఘాలలో కార్మికులకు ప్రాతినిధ్యం యివ్వాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నట్లు మరోప్రశ్నకు జవాబిస్తూ మంత్రి అన్నారు.

ఆర్.టి.సి. బస్‌లు

విద్యా, రవాణాల మంత్రి శ్రీ పట్టాభి రామారావు శ్రీ స్వర్ణవేమయ్య ప్రశ్నకు జవాబిస్తూ ఆర్.టి.సి. బస్‌లలో గ్రుడ్డివారు ఉచితంగా ప్రయాణం చేయడానికి అనుమతించాలనే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదన్నారు.

పారిశ్రామిక ఎస్టేట్‌లు

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రంలో 7 పారిశ్రామిక ఎస్టేట్‌లు తెరవబడినవన్నారు. అవి సనత్‌నగర్ 600మంది, విశాఖపట్నం 800 మంది, విజయవాడ 50 మంది. సూర్యలోట 100 మంది, వరంగల్ 100 మంది నంద్యాల 50 మంది, కడప 100మంది.

తృతీయ పంచవర్ష ప్రణాళిక మధ్య నాటికి జిల్లాకొక పారిశ్రామిక ఎస్టేటును నెలకొల్పాలని సంకల్పించబడుతున్నదన్నారు.

కౌన్సిల్ ప్రశ్నోత్తరాలు

కావలి-కనుపూరు కాలవ

విద్యా, రవాణాల మంత్రి శ్రీ పట్టాభి రామారావు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కనుపూరు నేడు శాసనమండలిలో శ్రీ తెలవాడ పాపిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ కేంద్ర సహాయం రానిదే రాష్ట్రప్రభుత్వం కావలి - కనుపూరు కాల్వల సమస్త పథకాన్ని అమలు జరపలేదన్నారు.

అయితే యీ పథకాన్ని ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికై కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపామన్నారు. ఆ పథకం విషయమై యీ పంచవర్ష ప్రణాళికలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించలేమనీ, అందువలన దీనిని యితర ప్రతిపాదనలతో బాటు తృతీయప్రణాళికలో చేర్చాలని కేంద్రం జవాబిచ్చినది.

సోమశిల ప్రాజక్టు

మంత్రి సోమశిలప్రాజక్టును గురించి వివరిస్తూ యీపథకం ఖర్చును తగ్గించడానికి యింకా దర్యాప్తు జరిపించాలని కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమిషన్ సూచించినదన్నారు అందువలన స్పెషల్ చీఫ్ ఇంజనీర్ (ఇంజనీరింగ్) ప్రత్యేక అంచనాల్ని తయారుచేస్తున్నారు.

బహుళార్థక కోర్సులు

మంత్రి శ్రీ గంగారాం ప్రశ్నకు జవాబిస్తూ బహుళార్థక కోర్సులు రాష్ట్రంలో మొదటిసారిగా 1956-57 సంవత్సరములో ప్రారంభించబడినవన్నారు. బహుళార్థక హైస్కూల్సుకు గాని, హైయ్యర్ సెకండరీ పాఠశాలలకుగాని పుస్తకాలు ప్రచురించబడలేదు టెక్స్టుబుక్స్ కమిటీ ప్రయివేటు ప్రచురణ కర్తల పుస్తకాల్ని ఆమోదించడం జరిగింది.

రాష్ట్రంలో జీవన వ్యయం

ప్లానింగ్ సమాచార శాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ప్రశ్నకు జవాబిస్తూ ప్రస్తుతానికి మొత్తం రాష్ట్రానికి జీవన వ్యయ సూచికను పూర్తి చేయలేదన్నారు. అయితే ఆంధ్ర ప్రాంతంలోని రెండు కేంద్రాలు, తెలంగాణలోని మూడు కేంద్రాలలో తక్కువ ఆదాయంవచ్చేవారి వినియోగధరలు ప్రతి నెలా తయారుచేయబడుతున్నవి.

హైద్రాబాద్ లో జీవన వ్యయ ప్రమాణం బొంబాయి, నాగపూర్, మద్రాసు, బెంగళూరు అంతగా గత 10సంవత్సరాలలో పెరగలేదని మంత్రి అన్నారు.

జీవనవ్యయ ప్రమాణాన్ని తగ్గించడానికి ప్రభుత్వం సంకల్పిస్తున్నదా అని ప్రశ్నించగా సరఫరా డిమాండు మున్నగు అనేక అంశాల విషయమై ధరల స్థాయి ఆధారపడి ఉటుందన్నారు.

పరిశ్రమల సహకార బ్యాంక్

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ శ్రీ డి.వి సుబ్బశాస్త్రి ప్రశ్నకు జవాబిస్తూ లఘు, కుటీర పరిశ్రమలకు ప్రత్యేకంగా ఒక సహకార బ్యాంకును నెలకొల్పాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

బావుల త్రవ్వకం పథకం

వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ సుబ్బశాస్త్రి ప్రశ్నకు జవాబిస్తూ 1960-61 సంవత్సరానికి బావుల-సబ్సిడీ పథకాన్ని విస్తరింపజేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదని అన్నారు. ఈవిషయమై ఆంధ్ర, తెలంగాణలకు రు. 12 లక్షలు, రు 9.43 లక్షలు కేటాయించాలని నిర్ణయించబడిందన్నారు.

'విశ్వజ్యోతి శ్రీ పొట్టి శ్రీరాములు

ఏలేశ్వరం సభలో శ్రీ హితాశ్రీ ప్రసంగం

ఏలేశ్వరం, మార్చి 23

తూర్పు గోదావరిజిల్లా ఏలేశ్వరంలోని "లోకసేవాసమితి"లో, మార్చి 16వతేదీన, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంత్యుత్సవం జరుపబడింది.

ఈ సందర్భంగా నాటిసాయంత్రం లోకసేవాసమితి కార్యదర్శి శ్రీ పాచ్. ఆర్. హితాశ్రీ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ పైల సూర్యప్రకాశరావు, శ్రీ కలిమహంతిగోపాలరావు, శ్రీ అలమండ పాండురంగస్వామి ప్రసంగిస్తూ, శ్రీపొట్టి శ్రీరాములుగారి జీవితచరితేతి ఆంధ్రప్రదేశ్ మహోజ్వల వీరగాథఅన్నారు.

తర్వాత శ్రీహితాశ్రీ ఉపన్యసిస్తూ, పావురాన్ని రక్షించడంకోసం శిబిచక్రవర్తి తనమాంసాన్నికోసి డేగకు సమర్పించిన త్యాగమయ గాథ మనకు చరిత్రద్వారా తెలిసిన విషయం మాత్రమే. కాని ముక్కోటి ఆంధ్రులు ముక్తకంఠతో కోరుతున్న ఆంధ్ర రాష్ట్ర నిర్మాణంకోసం 60 రోజులు ప్రాయోపవేశంచేసి, తన శరీరంలోని ప్రతిఅణువుని చిత్రవధ చేసుకొని, ఆత్మార్పణంద్వారా సువిశాల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని మనకు ప్రసాదించిపెట్టిన అకుంఠిత త్యాగమయజీవి; భారతభాషా ప్రయుక్తరాష్ట్రనిర్మాత అయిన శ్రీ పొట్టిశ్రీరాములు అమరగాథ మనకు ప్రత్యక్షమయినదేకాదు, తరతరాలుగా ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే చిరస్మరణీయ మహాప్రకాశ- ఉత్తేజిత మధురగాథ అని అన్నారు. శ్రీ శ్రీరాములుగారు జాతికి కాంతిని ప్రసాదించిన "విశ్వజ్యోతి" అని అభివర్ణించి, శ్రీహితాశ్రీ తమభక్త్యంజలిని సమర్పించారు.

తరువాత బాల బాలికలకు పప్పు, బెల్లాలు పంచిపెట్టబడ్డాయి.

ఇండియా-పాకిస్తాన్ల ఆర్థికాభ్యున్నతి

అమెరికా విధానంలోని ముఖ్యాశయం కావాలని డిల్టన్

వాషింగ్టన్, మార్చి 23

ఇండియా, పాకిస్తాన్‌ల ఆర్థికాభివృద్ధి ముఖ్యమైన విదేశాంగ విధాన లక్ష్యం కావాలని అమెరికా అండర్ సెక్రటరీ డగ్లస్ డిల్టన్ అన్నారు.

సెనేటు విదేశాంగ వ్యవహారాల కమిటీ సమావేశంలో 1960-61 సంవత్సరపు ఐసెన్‌హోవర్ ప్రభుత్వవిదేశ సహాయ కార్యక్రమాన్ని బలపరుస్తూ ఆ రెండు దేశాలనూ బలపర్చడానికి విస్తృత ప్రయత్నాలు అవసరమన్నారు.

ఈ ప్రభుత్వాలు, ప్రజలు తమ స్వాతంత్ర్య పరిరక్షణకు, తమ ప్రజల జీవనస్థాయి అభివృద్ధికే కంకణం కట్టుకొన్నారన్నారు.

మొత్తం ప్రపంచదృష్టి యిట్టి నూతనంగా అభివృద్ధి చెందిన దేశాల ఆర్థికాభ్యున్నతిపై కేంద్రీకృతమై ఉందన్నారు.

ది దివాన్‌బహదూర్ రామ్‌గోపాల్ మిల్స్ లిమిటెడ్.,
హైద్రాబాద్ (ఆం. ప్ర.)

నోటీసు

1960 సం॥ మార్చి 31 వ తేదీ సా॥ 3-00 గంటలకు జరుపుటకు నిర్ణయించబడినటువంటి 40 (నలుబదవ) సర్వసభ్య సమావేశము 1960 సం॥ ఏప్రియల్ 28 వ తారీఖున సా॥ 3-00 గం॥ లకు హైద్రాబాద్ లో నికంపెనీ ఆవరణములోగల ప్రధాన కార్యాలయమందు జరుగునని యిందు మూలముగా తెలియజేయడమైనది. ఈ సమావేశమందు 4-3-1960 తేదీ నోటీసులో విశదపరచిన ప్రకారము 1960 సం॥ మార్చి 31 వ తేదీన జరుపుటకు నిర్ణయించబడినటువంటి కార్యక్రమమును చర్చింతురు. ఇందుకుగాను ఆంధ్ర ప్రదేశ్ కంపెనీల రిజిస్ట్రార్ వారి అనుమతిని తీసుకొనబడినది. ఈ విషయములో సభ్యులకు ప్రత్యేక నోటీసులు పోస్టుద్వారా పంపబడినవి.

డైరెక్టర్ల బోర్డు అనుమతిన

హైద్రాబాద్ తే॥ 28-3-1960 } ది దివాన్‌బహదూర్ రామ్‌గోపాల్ మిల్స్ లి.,
లక్ష్మీనారాయణ్ రామ్‌గోపాల్ అండ్ సన్స్ ప్రయివేట్ లిమిటెడ్.,
ఏజెంట్లు
సం॥ గోపికిషన్ మురళీధర్,
గవర్నింగ్ డైరెక్టర్.

పురపాలక సంఘము భువనగిరి
నెం. 894. నల్లగొండ జిల్లా, 24 ఫిబ్రవరి 1960

ప్రకటన

ఇందుమూలముగా స్థానిక ప్రజలకు తెలియజేయునది యేమనగా హైద్రాబాదు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల చట్టము 1956 ననుసరించి మరియు ఆస్తిపన్నుల రూల్సు 1950 ననుసరించి, భువనగిరి మునిసిపాలిటీలో నున్న మూడు వార్డులలో గల ప్రతి ఆస్తి భూమిపన్నులు మార్పిడి చేయనైనది. మార్పిడి చేయబడిన పన్నులు ఒకటవ ఏప్రియల్ 1960 నుండి అమలులోనికి తేబడును.

మార్పిడి చేయబడిన ఆస్తిపన్నుల రిజిష్టర్లు పురపాలకసంఘ కార్యాలయములో వుంచబడినవి. వాటిని ఆస్తి యజమానులు, కార్యాలయము పనిచేయు వేళలయందు మూడు మాసములవరకు చూచుకొనవచ్చును. ప్రతి ఆస్తి యజమానిగాని, అతనిచే నియమించబడిన వ్యక్తిగాని తన ఆస్తికి సంబంధించినంతవరకే చూచుకొనవచ్చును.

పన్నులు మార్పిడికి అభ్యంతరమున్న పక్షమున పురపాలక సంఘము నుండి యిచ్చెడు స్పెషల్ నోటీసు ముట్టిన తేదీనుండి ముప్పదిరోజులలోగా మునిసిపల్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ గారికి వ్రాతమూలముగా కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుపుకొనవచ్చును.

ఇ. వెంకటేశ్వర్లు,
ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ సిటీ మునిసిపాలిటీ.
భువనగిరి, జిల్లా నల్లగొండ.

నోటీసు

మూర్కాపురం డి. ము. కోర్టులో
O. P. 37/49
G. P. 34/60

పిటీషనరు D. H. వారి
ముటుకుల రామమ్మ — గుంటూరు.
రెస్పాండెంటు తెడీలు:
1. ముటుకుల నాగయ్య. 2. ముటుకుల రత్నయ్య.
పోటి వార్సులుగా: 1. ముటుకుల పురుషోత్తము. 2. శీతిరాజు పిచ్చమ్మ
హోల్: హైద్రాబాద్.

ఈ నైంబరు డిక్రీలోని డిక్రీహోల్డరు డిక్రీని అమలుజర్పుచూ చనిపోయిన తెడీసు అగు లేటు మటుకుల నాగయ్య, మటుకుల రత్నయ్య గార్లకు మిమ్ములను వార్సులుగను తెడీసుగను రికార్డుపైన చేర్చులాగు అర్జి దాఖలు చేసినది. గాన ఆక్షేపణవున్న వాయిదాఅగు 30-3-60 తేదీ వుదయం 10 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమున పై కోర్టువారు తీర్మానించుదురనే సంగతి యిందువల్ల తెలియపర్చబడినది.

తురగా నాగభూషణరావు,
బి. ఎ. ఎల్ ఎల్. బి.
D H. తరపు అడ్వొకేటు.

రేపటినుండి బ్రహ్మాండమైన విడుదల.

సమ్రాట్ పృథ్వీరాజ్ చౌహాన్, రాణిసంయుక్త చారిత్రిక ప్రణయగాథ...

బ్రహ్మాండమైన సెట్టింగులతోను, కళ్ళను మిరుమిట్లుగొల్పు నృత్యములతోకూడినట్టి అసమాన ప్రదర్శనము.



దినేష్ ఫిల్మ్స్

సమ్రాట్ పృథ్వీరాజ్ చౌహాన్

(రాణి సంయుక్త గాథ) (హిందీ)

నటీనటులు: బైరాజ్, అనితాగుహ, ఉల్లాస్, సప్రూ, బి. ఎమ్. వ్యాస్, ప్రేమాదీప్, సుందర్, లీలావాత్, మరియు చాంద్ ఉస్మాని.

సంగీతం: వసంత్ దేశాయ్. దర్శకత్వం: హర్ శుఖభట్.

ఒకే పర్యాయము:

రాయల్- హైద్రాబాదు. రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
క్రిష్ణా- హైద్రాబాదు. రోజూ 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

మరియొక పర్యాయము ఒకేరోజు మాత్రమే మామూలు ఆటలలో ప్రదర్శనము

శరత్ చంద్రుని ప్రసిద్ధ నవల

బిమల్ రాయ్ ప్రొడక్షన్స్

* దేవదాస్ *

(హిందీ)

నటీనటులు: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, మోతీలాల్ మరియు సుచిత్రాసేన్.

రాయల్ - హైదరాబాదు.
ఆటలు: 3-15, 6-30 మరియు 9-30 గం॥
—శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

[Trupia]